తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 08 జనవరి 2025 | పేజీలు-21

## చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం



# సమాజ హితం..
# వైజ్ఞానిక పరిశోధనలు

- విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు ప్రోత్సహించాలి
- విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి:
- జిల్లా ఇన్ చార్జ్ మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ
- జడ్చర్లలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి.



**జడ్చర్ల : జనవరి 7 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు వ్యక్తి నుంచి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసేందుకే వైజ్ఞానిక మేళాలు ఎంతో దోహదం చేస్తాయనిఆలోచనలతోనే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, వీటిని గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రులతో పాటు గురువులేనని మహబూబ్నగర్ జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర వైద్య - మిగతా2లో



## మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం

### మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి మార్కెట్ అభివృద్ధి చేస్తానని మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ,జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి పర్యటించారు.

# రైతులను మోసం చేసిన నిన్ను
# రైతులు గద్దె దించడం ఖాయం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 07 (ప్రజా జ్యోతి):**

ఎన్నికల ముందు రైతు భరోసా పథకం పేరుతో రైతులకు ఇస్తానన్న 15వేల రూపాయలు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తూ మాట తప్పిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రైతు భరోసా సహాయం 15 వేల నుండి 12 వేల రూపాయలు కుదించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ - మిగతా2లో

**మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కే దక్కుతుంది: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి**

**రైతులకు ఇస్తానన్న రైతు భరోసా 15వేల రూపాయలు ఇచ్చేవరకు నిరసన కార్యక్రమాలు చేపడతాం**

# సమాజ హితం.. వైజ్ఞానిక పరిశోధనలు

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం జడ్చర్ల మండలం పోలేపల్లి సేజ్ లోని ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలు మంత్రి తిలకించి విద్యార్థులను ఆవిష్కరణలు



గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మ ఆలోచనలకు పదను పెట్టి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోను సైన్స్ ప్రమోగశాలలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచం లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య ను అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారాన్ని అందించాలని సమాజానికి ఇవ్వాలన్న భావనను కలిగించాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యం, ఆహారం, పరిశుభ్రత, రవాణా, కమ్యూనికేషన్, వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, గణిత నమూనాయాలు, గణన ఆలోచన, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, పై వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ఆవిష్కరణలు తనను ఎంతో అబ్బుర పరిచాయన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు రూపొందించారని ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ఆలోచనలకు పదను పెట్టి ప్రయోగాలు రూపొందించారని అన్నారు. మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నట్లు కలలు గనాలి కలలను సాకారం చేసుకోవాలి అని అన్నారు. యువ శాస్త్ర వేత్తలు ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణ కు దిక్సూచి కావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఏ.వి.యన్ రెడ్డి మాట్లాడుతు పాఠశాలల్లో సైన్స్ ప్రయోగ శాలలు ఉండాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులు ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూవిద్యార్థుల ఆవిష్కరణలను



ప్రోత్సహించేందు కోసం వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 33 జిల్లాల నుండి 861 ప్రదర్శనలు వచ్చాయన్నారు. విద్యార్థుల ఆవిష్కరులకు పెటెంట్ హక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రదర్శనలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శన చేస్తున్నట్లు,33 జిల్లాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు, ఉపాద్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారురాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు పాలమూరు జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అద్భుత ఆవిష్కరణలు వైజ్ఞానిక ప్రదర్శనలో ఆవిష్కృతం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఆద్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు రూపొందించిన డిజిటల్ కాంటెంట్ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లాగ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి, జిల్లా ఎస్పీ జానకీ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్మోహన్ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి మంజులాదేవిఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ ఎస్ వి కే యం పాఠశాల ప్రిన్సిపాల్ అబ్నేజర్ , పలువురు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# రైతులను మోసం చేసిన నిన్ను రైతులు గద్దె దించడం ఖాయం

-మొదటిపేజీ తరువాయి

తహసిల్దార్ కార్యాలయం ముందు మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల రైతులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేసిందని ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి,ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ ప్రభుత్వం వెంబడే దిగి పోవాలని ఆయన డిమాండ్ చేశారు. నువ్వు ఎకరానికి 17500 రూపాయలు ఒక్క రైతుకి అప్పు ఉన్నావ్ అది నువ్వు తీరుస్తావా నీ ప్రభుత్వం తీరుస్తుంద అని ఆయన ప్రశ్నించారు. ఆరోజు ఐతే 10,000 నేను వచ్చినకా 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాట తప్పడం రైతులని ప్రజలని ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. ఆనాడు నీ పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి ఓట్లు వేపించుకొని నేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చెయ్యాలి అని ఆయన మరోమారు డిమాండ్ చేశారు. నాడు 5000 బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తాను అని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరం అని అన్నారు. రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్ 2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బంధు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాట నమ్మకం పెట్టుకుంటే నేడు దాన్ని కూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదురుకోవడానికి సిద్దంగా ఉండు రేవంత్ అని చెప్పారు. నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొట్టేందుకు ప్రజలు ఉన్నారని



తెలిపారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా క్రింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని పన్నెండు వేల రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారేంటిలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని ఆరు గ్యరేంటీలను అమలుపరిచేంత వరకు బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సతీష్ కు అందజేశారు. ,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు పి.నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఏ.మహిపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు జుట్లచిన్న హనుమంతు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు జగ్గలి రాములు,మొగిలప్ప,అన్వర్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి నరసింహ యాదవ్ శేఖర్ రెడ్డి బెల్లం శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ ఆరేవుల ఆసిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జూట్ల శంకర్,గవినోల నరసింహారెడ్డి,నారాయణరెడ్డి, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పూజారి కురుమయ్య,బోయ తిరుపతయ్య,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,జుట్ల సాగర్,శివారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,వన్నెకారి రాజు, సాదిక్ ,సోంభుపాల్ గౌడ్ ,ఉజ్జలి రవి పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే జైలుకే: ఎస్సై



సంగారెడ్డి జనవరి 07 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై నారాయణ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అన్నారు. చైనా మాంజా అమ్మే వారు దుకాణాల పై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగు తుందని తెలిపారు. చైనా మాంజా అమ్మే వారితో పాటు వినియోగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. చైనా మాంజాతో మనుషులతో పాటు వాహనదారులకు, పక్షులకు ప్రమాదం పొంచి ఉందని అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మండలంలో ఎవరైనా చైనా మాంజా విక్రయాలు జరిపినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## ఎన్నికల్లో రైతులకు మాట ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్

**- యువ నాయకులు షేక్ సోహెల్**



జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఎకరాకు రైతు భరోసా పేరుతో రూ.15000లు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి అధికారం లోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏడాది కాలంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించింది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం కాకుండా మాట తప్పుతూ ప్రస్తుతం రూ.15000 లు కాకుండా రూ.12000 లు ఇస్తామని చెప్పడం ఇది పూర్తిగా రైతులను ద్రోహం చేయడమే అవుతుంది అని బి ఆర్ ఎస్ యువ నేత షేక్ సోహెల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కూడా చెప్పిన ప్రకారం రైతులందరికీ చేయలేదు. ప్రస్తుతం రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని చెప్పడం కూడ మోసపూరిత కుట్ర కేవలం రైతుల సంఖ్యను కుదించడానికే ఇదో కొత్తనాటకం ఇప్పటికే ఏడాదికాలంగా రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలం ఇవ్వాల్సిన రైతు భరోసా బకాయలను వెంటనే చెల్లిస్తూ రైతులకు ఏడాదికి రూ.15000 చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రణాళిక బద్ధంగా విద్య బోధన చేయాలి

-మధ్యాహ్నం భోజనంపై నిర్లక్ష్యం చేదు
-ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరదర్శకంగా చేపట్టాలి
-ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూర్ జనవరి 7 ప్రజా జ్యోతి :

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రణాళిక బద్ధంగా సాగాలని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. తాండూర్ మండలం నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలతో పాటు గ్రామాన్ని మంగళవారం రోజు తాండూర్ ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కోసం చేసిన సర్వే వివరాలను స్వయంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పరిశీలించారు. అదేవిధంగా స్థానిక పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సమర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం సమయంలో వంటగదిలో భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పనిసరిగా రోజువారిగా విద్యార్థులకు అందించే భోజనాన్ని కూడ మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉసేన్, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.



# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం:మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి

శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి మార్కెట్ అభివృద్ధి చేస్తానని మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ,జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి పర్యటించారు.రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపదికన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ.4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు.అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ గారు ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను మేయర్ కి,ఎమ్మెల్యే కి కార్పొరేటర్ వివరించారు,రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొండల్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి,రాంచందర్,పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖేడ్ ప్రభుత్వ వైద్యశాలకు రెండు వీల్ చైర్ ల పంపిణీ

నారాయణఖేడ్:

ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అందుకు దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ వైద్యశాల సూపరి ంటెంట్ డాక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం నాడు శాసనసభ్యులు సంజీవరెడ్డి సూచనలతో లైన్స్ సభ్యులు వెంకట్రావు, చంద్రశేఖర్ ఆచార్య, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు వీల్ చైర్ లను ప్రభుత్వ హాస్పిటల్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ లో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ప్రభుత్వ వైద్యశాల ఉందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో వైద్యుల కోరిక మేరకు ఆసుపత్రుల్లో ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి జరుగుతుందని, అందులో భాగంగానే ప్రస్తుతం రెండు వీల్ చైర్ లు అందించడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరిన్ని మౌలిక వసతుల కోసం ఎమ్మెల్యే సంజీవరెడ్డి అందించున్నారని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు , సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య, రాజ్ కుమార్, నాయకులు శంకర్ ముదిరాజ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించిన

**- ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

**రాయపోల్ జనవరి 7 ప్రజా జ్యోతి**

భద్రాచల దేవస్థానం ఈనెల 10న ఘనంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలు, శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గత 26సంవత్సరాల నుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి నేడు భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలను, గోడ పత్రికలను ప్రతి సంవత్సరం పంపించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రాముని సేవకే అంకితమైన గొప్ప రామభక్తుడు అని కొనియాడారు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమే ఈ ముక్కోటి ఏకాదశి అని అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఉత్తర ద్వారా దర్శనం వల్ల




కోటిపుణ్యాల ఫలితం కలుగుతుందన్నారు. రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా భద్రాచల దేవస్థానం గుర్తించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్ర, దూబకుంట మెట్రాములు, రాచకొండ శ్రీనివాస్, కుమ్మరి మల్లేశం, బయ్యారం నర్సింలు పాల్గొన్నారు.

# వరిలో కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా అందించకూడదు

**తొగుట జనవరి 07 (ప్రజా జ్యోతి ):**

వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున పెద్ద మాసాన్ పల్లి గ్రామ రైతు దాసరి దశరథం వరి సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు .భాస్వరం మొక్క వేరు వ్యవస్థ పెరుగుదలకు సహాయపడుతుంది .భాస్వరాన్ని చివరి దుక్కిలో లేదా నాటిన 5 రోజుల లోపు వేయాలి , కాంప్లెక్స్ మరియు డిఏపి ఎరువులకు నెమ్మదిగా కరిగే స్వభావం ఉంటుంది .వీటిని పై పాటుగా అందించడం వలన కావలసిన సమయంలో పోషకాలు మొక్కలకు అందే అవకాశం ఉండదు ,దీనివల్ల పంటకు ఎటువంటి ప్రయోజనం ఉండదు పై గా భూమిలో భాస్వరం శాతం పెరగడం ద్వారా జింక్ పోషక లోపం ఏర్పడుతుంది. పంట కాలాన్ని బట్టి యూరియాని మూడు లేదా నాలుగు దఫాలుగా వేసుకోవాలి దుక్కిలో ఎకరాకు 50 కిలోల డిఏపి, వేసుకోవాలి నాటిన 12-15 రోజుల లోపు 35కిలోల యూరియాను ,15కిలోల పొటాష్ కలిపి వేయాలి ,మొక్క పిలుకలు వేసే ధశలో 35కిలోల



యూరియా మరియు అంకురం తొడిగే దశలో మూడో 35 కిలోల యూరియా,15కిలోల పొటాష్ వేసుకోవాలి. యూరియాతో త్రీ జి మరియు ఫోర్ జి గుళికలు కలపడం వలన గుళికల యొక్క సామర్థ్యం తగ్గిపోతుంది. యూరియాతో పురుగుల మందు మరియు కలుపు మందులు కలిపి వాడరాదు అని తెలిపారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం

**- జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలసి ఈ ప్రాంత ఆకాంక్షా, ఆవశ్యకతను తెలియజేస్తామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారణి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో డా.పరమేశ్వర్ మాట్లాడుతూ.. గత నెలలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన సందర్భంలో డివిజన్ ఏర్పాటు కు కలెక్టర్ అనుకూలమైన వైఖరి చెప్పడం వల్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా ఈనెల 20తర్వాత మంత్రుల బృందంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను కలుడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి,



అందే అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, కొమ్ము నర్సింగ రావు, దాసరి శ్రీకాంత్, మేక మల్లేశం, మంజె మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, సుందరగిరి భాస్కర్, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల రాజు, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, ఎండీ. జహురద్దీన్, గూడ రాజిరెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, మోకు ఉదయ్ రెడ్డి, కురారం బాల నర్సయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లి చంద్రం, వెంకటాద్రి, ఆరుట్ల వినిత్, జిల్లా వెంకటేశం పాల్గొన్నారు.

# 100 మందికి దుప్పట్లు పంపిణీ

**చేర్యాల ప్రజాజ్యోతి :**

ఆకునూరు గ్రామం లోని ఇమ్మానియేల్ గాస్పల్ మందిరం లో మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ స్టేట్ కోఆర్డినేటర్ జంగిటి కృపావరం ఆధ్వర్యంలో మంగళవారం 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాస్, కోతి పాల్ , గడిపే పీటర్, ఖాత చంద్రయ్య, కోడూరి చంద్రయ్య, కోతి బాబు, కోతి మోష, ఎర్రోళ్ల సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.




# దళిత బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

**- బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం**

**రాయపోల్ 07:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో దళిత బహుజనులకి రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. మంగళ వారం రాయపోలు మండల కేంద్రం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలుపరచకపోగా, కొత్త హామీలతో ఊరాటించడం మంచిది కాదని తెలిపారు. విద్య రాజకీయ వెనుకబటు కలిగిన దళిత బహుజనులన్నీ ముందుకు తేవడానికి స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు. స్థానిక సంస్థల్లో సర్పంచులు పదవి కాలం ముగిసిన కొత్తగా ఎలక్షన్లు జరగకపోవడం వలన గ్రామ పరిపాలన కుంటుబడింది. రైతులకి రైతు భరోసా రాకపోవడం వలన పెట్టుబడులకి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ పరిపాలన సక్రమంగా సాగాలంటే ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని గజ్వేల్ రామచంద్రం డిమాండ్ చేశారు.

# కాల్వ పక్కన కలప నిల్వ



**జగదేవపూర్: 07 జనవరి(ప్రజాజ్యోతి)**

కలప నిర్వాహకులు ఎక్కడ పడితే అక్కడ కలప నిల్వ చేస్తూ దందా కొనసాగిస్తున్నారు. రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలాలలో కలప నిల్వ దందా వల్ల వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన జగదేవపూర్ లో కాళేశ్వరం కెనాల్ పక్కన కలపను నిల్వ చేస్తూ నిర్వాహకులు కలప దందాను నిర్వహిస్తున్నారు. అలాగే గొల్లపల్లి రోడ్డులో కాంటా పక్కన నిల్వ చేయడం వల్ల వాహన దారులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. వేప, తుమ్మ, చింత, టేకు తదితర చెట్లకు అటవీ శాఖ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి. అలాగే సుబేదార్, ఇతర చెట్లకు పంచాయతీ నుండి అనుమతి తీసుకుని చెట్లను కొట్టాలి కానీ జగదేవపూర్ లో అక్రమార్కులు అనుమతులు తక్కువ చెట్లు నరికేది ఎక్కువ అనే విధంగా కలప దందాను కోనసాగిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి నెల కలప నిర్వాహకుల నుండి సంబంధిత అధికారులకు అమ్యమ్యలు అందుతున్నాయని ఆరోపించింది వ్యక్తం అవుతున్నాయి.

## యాసంగి మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులకు సలహాలు



జగదేవపూర్, 07 జనవరి (ప్రజాజ్యోతి)

మండలంలోని తీగుల్ రైతు వేదిక ద్వారా రైతులకు యాసంగి మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులకు అనువైన సలహాలు ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలోని రైతులు వీక్షించారు. డాక్టర్ జి మంజులత, ప్రధాన శాస్త్రవేత్త (ఆగ్రో ) హెడ్, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం వారు యాసంగి మొక్కజొన్న లో అధిక దిగుబడులకు రైతులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ సహాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు పాల్గొన్నారు.

## బిజెపి ఆఫీస్ పై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడి హేయమైన చర్య

సిద్ధిపేట ప్రజాజ్యోతి :

బిజెపి ప్రధాన కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి పునుకున్నారంటే కాంగ్రెస్ ఎంతకీ బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను హామలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బిజెపి నిలదీస్తుంటే మిగుండు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత కాగా అల్లరల్లు సృష్టించాలని ఉద్దేశ్యమా? ప్రశాంతంగా తెలంగాణ ను ఏం చెయ్యాలని అనుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదారాబాద్ లో శాంతి భద్రతల కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. బిజెపి తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజను అమ్మినట్లయితే కఠిన చర్యలు

**- జహీరాబాద్ పట్టణ ఎస్సై కాశీనాథ్**

జహిరాబాద్,జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ పట్టణ కేంద్రం లోని సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగి అమ్మకాదారుల అందరికీ విజ్ఞప్తి ఏమనగా తెలంగాణ ప్రభుత్వం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగింది. అదేవిధంగా చైనా మంజను అమ్మినచో ఈ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది. అంతేకాకుండా వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం సెక్షన్ 51 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా కలదు. కావున ఈ నిషేధించబడిన చైనామాంజ ను ఎవరు కూడా అమ్మకూడదు. అమ్మిన చో చట్టరీత్యా నేరం.జహీరాబాద్ పట్టణం లో ఏ షాప్ లో నైనా చైనా మంజ అమ్మినచో 8712656763 నెంబర్ కు తెలియ పరచగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్న జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

సిద్ధిపేట ప్రజాజ్యోతి :



రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో డైట్ మెనూ ప్రకారం మంగళవారం విద్యార్థులకు పెట్టాల్సిన వంటలను వంట చేయలేకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ మాట్లాడుతూ వార్డెన్ కాంట్రాక్టర్ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్ నామ్ చేసేలా కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రజలు తీర్పును ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కొందరు కాంట్రాక్టర్లు అధికారులు వార్డెన్ లు టిఆర్ఎస్ నాయకులకు తొత్తుల్లాగా వ్యవహరిస్తూన్నారు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల కనుచూపుమేరలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది వార్డెన్లు వారు తీరును మార్చుకోకుంటే మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడి నుంచి బదిలీ చేయిస్తామని హెచ్చరించారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించేందుకు అన్ని రకాల సరుకులను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. కానీ వార్డెన్లు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రభుత్వం అందించిన సరుకులను అమ్ముకొని డబ్బులు కూడా పెట్టుకుంటున్నారు అని మండిపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజు పడే ప్రసక్తి లేదని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు సిద్ధిపేటలో ఉన్న హాస్టల్లో ఇదే తరహా మోసాలకు పాల్పడుతున్న వార్డెన్ కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వారిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా మహిళ ముద్దం లక్ష్మి ,బుచ్చిరెడ్డి , గుర్రం శ్రీనివాస్ రెడ్డి పాండు , కలీం ఉద్దీన్ ,గయ్యాజుద్దీన్ అక్బర్ ,చోటా అజ్మత్ , చంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కవిత ,వనజ సాంబమూర్తి పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతన్నలను ముక్కుతిప్పల పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- యుద్ధమైన చేస్తాము రాష్ట్ర రైతులకు అన్యాయం జరగంనివ్వం!**

**- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ**

చిన్నకోడూర్, జనవరి 7 (ప్రజా జ్యోతి):



ఇచ్చిన హామీలను మరిచి తెలంగాణ రైతులకు ప్రజలకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏలేటి రాధాకృష్ణ శర్మ ,మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి లు మండిపడ్డారు. రైతు భరోసా 15000 ఇస్తానని 12,000 అని రేవంత్ రెడ్డి చెప్పడంతో ఆగ్రహించిన రైతులు. బిఆర్ఎస్ శ్రేణులు మండల పరిధి ఇబ్రహీంనగర్ గ్రామంలోని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పైన ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒకటి పూర్తిగా నెరవేర్చలేదని రైతులకు రుణమాఫీ చేస్తానని 42 వేల కోట్లు అవసరమని రైతుల రుణమాఫీ పూర్తి చేస్తానని శాసనసభలో చెప్పిన రేవంత్ రెడ్డి.30 శాతం కూడా రుణమాఫీ చేయలేద అదేవిధంగా రైతు భరోసా 15000 అని ఇప్పుడు 12000 అంటూ రైతులను అవమాన పరుస్తున్నాడని మండిపడ్డారు .తెలంగాణ ఆడపడుచులకు గృహలక్ష్మి కింద 2500 ఇస్తానన్న రేవంత్ రెడ్డి నేటికీ కూడా ఆ మాట లేదని కళ్యాణ లక్ష్మి తో పాటుగా ఒక తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి తులం బంగారం ఎందుకని ఇవ్వటం లేదని మండిపడ్డారు. ఇటు రైతులను అటు ప్రజలను తెలంగాణ ఆడపడుచులను మోసం చేసి గద్దెనెక్కి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అడుగుతే నిర్బంధాలు చేస్తున్నాడని ఇలాగైతే చూస్తూ ఊరుకోపోమని బిఆర్ఎస్ శ్రేణులకు ఉద్యమాలు కొత్త కాదని కేసులు కొత్త కాదని ఆన్నారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ పై పోరాటం చేశామని మల్ల ప్రజల కోసం పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య ,పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్, ముదిరాజ్, కాముని ఉమేష్ ఇట్టబోయిన, శ్రీనివాస్ ,ములకల కనకరాజు, బోడిగే సదానందం ,శ్రీహరి ,మేడికాయల వెంకటేశం, గుండెల్ని వేణు ,మధుసూదన్ రెడ్డి ,గుజ్జరాజు, పిన్నింటి అబ్బిరెడ్డి ,మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )




నియోజకవర్గ మండలం కోహిర్ బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామని శిశు సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల అన్నారు. మంగళవారం జడ్పీహెచ్ఎస్ దిగ్వాల్ మరియు జడ్పి ఎచ్ ఎస్ జహీరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొహిర్ ఎస్ఐ సతీష్ వచ్చి, ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవన్నారు. బాలల హక్కులు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా, చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని కోహిర్ ఎస్ఐ సతీష్ అన్నారు. ఆన్లైన్ ద్వారా మోసపోయిన, చైల్డ్ లేబర్, మాదక ద్రవ్యాలు, పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వంటి అంశాలపై విద్యార్థులు అవగహన కల్గి ఉండాలని, బాలలకు ఎలాంటి ఇబ్బందు లూ ఎదురైనా హెల్ప్ లైన్ నెంబర్స్ 181, 1098,100,1930 లకు ఫోన్స్ చేయాలని జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి అన్నారు. కార్యక్రమంలో డి ఎచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ విశాల, మరియు దిగ్వల్ స్కూల్ ఇంచార్జి ఎచ్ ఎం రవీందర్ ఉపాధ్యాయులు, జహీరాబాద్ స్కూల్ ఇంచార్జి ఎచ్ ఎం ప్రమీల, షి టీమ్ పోలీస్ భారత్, తయాబా బేగం, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెంచు పెంటల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**- చెంచుల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక, విద్యా స్వావలంబనకు ప్రత్యేక చర్యలు**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జనవరి 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)



మంగళవారం హైదరాబాద్ రాజభవన్ నుండి గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నల్లమల ప్రాంత చెంచు పెంటల్లో నివసించే చెంచుల జీవన స్థితిగతులు, ఆర్థిక జీవన విధానంలో సమూల మార్పులను తీసుకురావడానికి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న చెంచుపెంట గ్రామాల చెంచు ప్రజలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అవసరమైన వనరులను సమకూరుస్తూ ఆర్థికంగా, విద్యాపరంగా వారి కుటుంబాలను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 2022లో నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ మండలంలోని అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీ పరిధిలో గల ఎనిమిది చెంచుపెంటలు రాంపూర్ పెంట, అప్పపూర్ పెంట, బౌరాపూర్, మల్లాయపల్లి, పుల్లయ్యపల్లి, మేడిమల్కల, సంగిడి, గుండాల. పెంటలను గవర్నర్ దత్తత తీసుకోవడం జరిగిందని,ఈ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు. ప్రధానంగా సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అనేక చర్యలు తీసుకున్నామన్నారు.చెంచు పెంటలలోని బాల బాలికల కొరకు అంగన్వాడి కేంద్రాల మరమ్మత్తులతో పాటు పాఠశాలల అభివృద్ధి చేపట్టామని విద్యా ప్రాధాన్యత దృష్ట్యా మొబైల్ స్కూల్ ఏర్పాటు చేశామని వివరించారు. చెంచు ప్రజల వ్యవసాయ అవసరాల కోసం రోడ్డు మార్గాలను అభివృద్ధి చేశామని, చెక్ డ్యామ్ నిర్మాణాల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు, రాంపూర్ పెంటలో బావి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఆర్థిక అభివృద్ధి కోసం పశుసంపద , పెరటి కోళ్లపెంపకం, అడవి ఉత్పత్తులైనా, తేనె ఔషధ మొక్కలు, తదితర వాటి కొరకు కిరాణా కొట్ల నిర్వహణ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా చెంచు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చెంచు ప్రజల సంక్షేమానికి దోహదపడతాయని, మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కి తెలియజేశారు.

# ఆదివాసి గిరిజన చెంచు రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు

**- ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయాన్నిచే పంటల సాగుకు ప్రోచఇస్తున్నారు**

**- కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పెద్దులయ్య**

నాగర్ కర్నూల్ జనవరి 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)



ఆదివాసి గిరిజన చెంచు రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపకుండా ఆహార భద్రతతో పాటు అధిక ఆదాయాన్నిచే పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నామని కోనేరు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పెద్దులయ్య అన్నారు.అచంపేట, అమ్రాబాద్, బల్మూర్ మరియు లింగాల మండలాల పరిధిలోని గ్రామాల చెంచు రైతులను క్షేత్ర పర్యటన కొరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నందు తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడించడంతోపాటు ఆహార ధాన్యాల పంటల సాగు విధానంలో మెలకువల గురించి తగు సలహాలు సూచనలు ఇప్పించడం జరిగింది. ముఖ్యంగా వర్షాధార పంటలైన చిరుధాన్యాలు, కూరగాయలు, పప్పు ధాన్యాలు మరియు పండ్ల తోటల సాగు విధానం గురించి పరిశీలించారు. ఒకే రకమైన పంట సాగు విధానానికి స్వస్తి పలికి ఉన్న కొద్దిపాటి విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు వివరించారు. ఈ పర్యటనలో సంస్థ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఎల్లేష్, నరసింహ మాచారం గ్రామ మాజీ సర్పంచ్ పెద్దిరాజు వివిధ గ్రామాల నుండి 30మంది రైతులు పాల్గొన్నారు.

# మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్, జనవరి 7 ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ మండలం వనపట్ల యు పి ఎస్.స్కూల్ నందు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని మంగళవారం రోజు నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా రాజేష్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ముజీబ్,పాఠశాల హెడమాస్టర్ చంద్ర మోహన్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు,మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కురుమయ్య, ఎంపీడీవో కోటేశ్వర్ గ్రామ పెద్దలు, బచ్చి రెడ్డి మన్నెపు రెడ్డి, సత్య షీలా రెడ్డి గ్రామ ప్రజలు ఈ ప్రారంభిస్తవానికి పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**- ఆయిల్ పామ్ తోటను పరిశీలన**

**- ములుగు ఏ. డి. ఏ అనిల్ కుమార్**



జగదేవపూర్, 07జనవరి(ప్రజాజ్యోతి)

ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా కూరగాయలు మరియు ఆకుకూరలు సాగు చేస్తున్న రైతు మల్లేశం తోటను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 20,500 దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, భాను, కిరణ్, కృష్ణమూర్తి, కవిత లు పాల్గొన్నారు.

# జనవరి 12న ప్రారంభం కానున్న మోతిమాత జాతర

**- జాతర ఏర్పాట్లకు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**





జహీరాబాద్, జనవరి 07( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గంలో మొగుడం పల్లి మండల కేంద్రంలో ఉప్పర్పల్లి తండా / జంగార్బొడి మరిగమ్మ మోతిమాత తేదీ జనవరి 12 - 13- 2024 నుండి 14- 01-2024 వరకు జరిగే జాతర మహోత్స వాల కొరకు అన్ని శాఖల అధికారులతో కార్యాచరణ సమావేశంలో శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు మాట్లాడు తూ. ప్రతి సంవత్సరం లాగే భక్తుల సౌకర్యార్థం ఇబ్బంది కలుగ కుండా ఈ సంవత్సరం కూడా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్త కుండా చూడాలని జాతర మహోత్సవం నకు అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల అధికారులతో జాతర ఘనంగా జరుగుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేషు సింగ్ రాథోడ్, అధ్యక్షులు కిషన్ పవార్, అసోసియేట్ అధ్యక్షులు శంకర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోపాల్, ఉప అధ్యక్షులు నారయణ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి కి కొత్త కుర్మ శివకుమార్ శుభాకాంక్షలు

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి07( ప్రజా జ్యోతి)



నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గెస్ట్ లెక్చరర్స్ లకు ఆర్తనాదాలు

గద్వాల(ప్రజాజ్యోతి) జనవరి 07:



తెలంగాణ రాష్ట్రంలో గెస్ట్ లెక్చరర్స్ గా పనిచేస్తున్న 1940 మంది వేతనాలు గత ఐదు నెలలుగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేతనాలు రాక వారి కుటుంబాలలో దసరా దీపావళి, క్రిస్మస్ పండుగలు కూడా చేయకపోవడంతో అసలు వారి కుటుంబాలలో పండగ అనేది అందరి ద్రాక్షగా మారింది.వీరు దినసరి కూలీలుగా సంవత్సరంలో 6 నెలలే పని చేస్తున్నారు.కానీ సంవత్సరం పొడవునా పనిచేసినా వీరికి కష్టానికి తగిన ప్రతిఫలం లేకుండా పోతుంది.అంతేగాక చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అందువల్ల వారి కుటుంబాలలో ఆర్థిక వ్యవస్థఅస్తవ్యస్తమయ్యింది.పాల బిల్లు, కరెంట్ బిల్లు, ఇంటికి రాయి, పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న వీరికి ఎలాంటి ప్రయోజనం జరగడం లేదు.పైగా గత ప్రభుత్వం కన్నా ఘోరంగా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరు అత్యంతబాధాకరము.అతిథి అధ్యాపకుల పైన ఎలాంటి ప్రేమ చూపించకపోవడం శోచనీయం .కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు చెల్లించి దయనీయ స్థితిలో ఉన్న వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిథి అధ్యాపకులు అందరూ ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. ఈ ప్రజా ప్రభుత్వము చొరవ తీసుకొని సకాలంలో జీతాలు చెల్లించాలని గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ కన్వీనర్, గద్వాల జిల్లా అతిథి అధ్యాపకులు డి రాములు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అడ్డాకుల, జనవరి 7 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన వట్టెం పోచన్న అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చాకలి రాకేష్, బుడ్డన్న యాదవ్, వట్టెం బుడ్డ రాములు యాదవ్, వట్టెం గోపి యాదవ్, నాగన్న యాదవ్, కులపెద్దలు పాల్గొన్నారు.

# పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న గడువులోపు అనుమతులు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి07:




నారాయణపేటజిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. నెల నెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.చివరగా టీజీ ఐపాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జీఎం మహేశ్వర్ కలెక్టర్ కు వివరించారు.టీజీ ఐపాస్ కింద గత నవంబరు 7 వ తేదీ నుంచి ఈ నెల 6 వరకు పరిశ్రమల కై 14 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 9 అనుమతులు మంజూరయ్యాయని, 2 ప్రాసెస్ లో ఉన్నాయనీ, ఒకటి తిరస్కరించబడిందని, మిగతా 2 అభ్యంతరాలు ఉన్నాయని జీ.ఎం.తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ లకు చెందిన 17 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో మేఘా గాంధీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఐ పీ వో నర్సింగ్ రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈ. డీ.అబ్దుల్ ఖలీల్,లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి,సబ్ రిజిస్ట్రార్ రామ్ జీ, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్య కుమార్, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, మైనింగ్ శాఖ ప్రతాప్ రెడ్డి,కమర్షియల్ టాక్స్ అధికారి తాజుద్దీన్,కార్మిక శాఖ అధికారి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానంద జీవిత అంశాలపై పోటీ పరీక్ష నిర్వహణ

- పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 2025 రూ. ద్వితీయ బహుమతి 1025 రూ. అందచేత
- దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడమే ఏబీవీపీతో కలిసి నడవాలి: బి.కె.యస్ నాయకులు ప్రతాప్ రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 07 (ప్రజా జ్యోతి):



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి దేవాలయంలో విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర అనే అంశంపై పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో మక్తల్ పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్రెం నారాయణ,రఘు ప్రసన్న భట్,ప్రతాప్ రెడ్డి, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ హాజరయ్యారు. అనంతరం ముఖ్య వక్త ముడుమాల్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తుచేశారు . భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింప చేయడంలో, యువశక్తిని చైతన్య పరచడంలో వివేకానందుని కృషి అమూల్యం, అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూ ఏబీవీపీ ముందుకు నడుస్తోందని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా విద్యార్థులు పని చేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉందన్నారు అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం పరీక్షలలో ప్రథమ స్థాయి పొందిన కేరళ స్కూల్ విద్యార్థిని సాత్విక కు 2025 రూపాయలు జ్ఞాపికను , ద్వితీయ బహుమతి పొందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చందన చరిత లక్ష్మీ కి 1025 రూపాయల బహుమతి జ్ఞాపిక అందచేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను ఏబీవీపీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు వంశీ,వినయ్, నవీన్,సందీప్, నాని, నిహాల్,శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కియోలాజికల్ మ్యూజియంకొండను సందర్శించిన ఎమ్మెల్యే

- ప్రపంచంలోనే రెండో ఆర్కలాజికల్ ఐలాండ్ మ్యూజియం అయిన నాగార్జున కొండ

నాగర్ కర్నూల్ జనవరి 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగార్జునసాగర్ బుధవనం సందర్శనలో భాగంగా మంగళవారం ఆర్కియోలాజికల్ మ్యూజియం నాగర్జున కొండను అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సందర్శించడం జరిగింది. నాగార్జున కొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కి స్వాగతం పలికిన అనంతరం మ్యూజియంలోని బౌద్ధ శిల్పాలు, శాసనాలు ,పురావస్తు వస్తువుల గురించి, ఇక్ష్వాకుల కాలంలో శ్రీ పర్వత -విజయపురిగా పిలువబడిన నాగార్జున కొండ చారిత్రక విశేషాలను ఎమ్మెల్యే వంశీకృష్ణకు నాగార్జునకొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఆ ప్రాంత విశిష్టతలను చారిత్రక విశిష్టతలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఆర్కియో లాజికల్ మ్యూజియం నాగార్జున్ కుండాని సందర్శించడం చాలా గొప్ప అనుభూతిగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఐలాండ్ మ్యూజియం అయిన నాగార్జున కొండా గురించి మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ క్లుప్తంగా వివరించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, వెంకట్ రెడ్డి, ఖద్దం రఘురాం హుస్సేన్ నాయకులు స్వాములు తత్తర్లు పాల్గొన్నారు.

# నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

అడ్డాకుల, జనవరి 7 (ప్రజా జ్యోతి)

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని నేను సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 516 దేవాలయాలకు రెండు, మూడు నెలలకు సరిపడా పూజా సామాగ్రిని మంగళవారం పంపిణీ చేసినట్లు నేను సైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. . ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తమ సంస్థ ఆధ్వర్యంలో ధూప, దీప, నైవేద్యంతో పాటు 33 రకాల పూజా సామాగ్రితో ఒక్కొక్క కిట్ ను తయారుచేసి స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్నామని వివరించారు. పురాతన దేవాలయాలలో ప్రతిరోజు నిత్య పూజకు అవసరమయ్యే అన్ని సామాగ్రిని అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో పాటు వరంగల్, కరీంనగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో పూజా సామాగ్రి.పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్, తిరుపతి, నంద్యాల, కడప తదితర జిల్లాలు, కర్ణాటక, మహారాష్ట్ర జిల్లాలలో తెలుగువారు నివసించే ప్రాంతాలలో సైతం పలు పురాతన దేవాలయాలకు ధూపదీప నైవేద్య కార్యక్రమం సామాగ్రిని పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. సొంత డబ్బులతోనే.... పంపిణీ..ధూప దీప నైవేద్యం పంపిణీ కార్యక్రమంలో ఏ ఒక్కరి నుండి ఒక్క రూపాయి చందాలు గాని, విరాళాలు గానీ తీసుకోకుండా తమ సంస్థ సభ్యుల సొంత డబ్బులతో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో



పురాతన దేవాలయాలకు పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్నానని ప్రవీణ్ తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం మొదట 11 దేవాలయలతో ప్రారంభమైన ఉచిత ధూప, దీప నైవేద్యం పంపిణీ కార్యక్రమం నేడు 516 పురాతన దేవాలయాలకు చేరిందని ఆయన వివరించారు. ప్రతి ఊరిలోని దేవాలయాలలో దూప, దీప నైవేద్యంతో ప్రతిరోజు పూజలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలోనే దేవాలయంలో పూజారులకు, దేవాలయాల కమిటీలకు ఎవరికైనా ఇబ్బందికరంగా ఉంటే తమను సంప్రదించాలని, 9885282286 నెంబర్ కు ఫోన్ చేస్తే, ఉచితంగా పూజా సామాగ్రిని పంపిణీ చేస్తామని ప్రవీణ్ పేర్కొన్నారు.

# పెద్ద జీత గాడిలా పని చేస్తా మేఘా మార్క్ చూపిస్తా..



- భూమిలేని నిరుపేదలకు సైతం 12 వేల రైతు భరోసా
- వ్యవసాయోగ్యమైన ప్రతి ఎకరాకు భరోసా
- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జనవరి 07 (ప్రజా జ్యోతి):

వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను పెద్ద జీతగాడిలా అహర్నిశలు పనిచేసి నియోజకవర్గ అభివృద్ధిలో మేఘా మార్కును చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 473 మంది లబ్ధిదారులకు రూ. 1,12,47,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 215 మంది లబ్ధిదారులకు 2,15,24,940 విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల విలువ గల ఆరోగ్య శ్రీ పథకం, 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, 500 కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతు రుణమాఫీ లాంటి పథకాలు ఏ పార్టీకి అమలు అయ్యాయని, మరి కొద్ది రోజుల్లోనే వ్యవసాయోగ్యమైన సాగుభూమికి ప్రతి ఎకరాకు, భూమి లేని నిరుపేదలకు సైతం ఎకరాకు రూ 12000 చొప్పున అందజేయనున్నామని ఆయన చెప్పారు. మహిళలను మహారాణులను చేసేందుకు ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సుల కొనుగోల్లలోను విద్యార్థులకు బట్టలు కుట్టడంలోనూ వంట చేసే కార్యక్రమాలను మహిళలను భాగస్వామ్యం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 673 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సొంత భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని వాటన్నింటికీ సొంత భవనాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎలక్షన్ సమయంలో చెప్పినట్లుగానే తాను నిజాయితీగా నికార్సైన నాయకుడిగా పని చేస్తానని తప్పు చేస్తే చూపించాలని తలవంచుకొని పనిచేస్తారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలనలో క్యాంపు కార్యాలయంలోకి ఎవరిని కూడా అనుమతించేవారు కాదని నేడు క్యాంపు కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొనడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఇతర వారికి అవకాశం ఇస్తే అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మన అభ్యర్థులను గెలిపించేందుకే కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మహిళలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య సీపీఐ ఎంఎల్ లో చేరిక



గద్వాల(ప్రజాజ్యోతి) జనవరి 07:

బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీలో చేరడం జరిగింది.ఈ విషయాన్ని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు జమ్మిచేడు కార్తీక్,హలీమ్ పాషాలు ఒక ప్రకటనలో తెలిపారు. మరియు వారు మాట్లాడుతూ. .దానయ్య గత కొన్ని సంవత్సరాలుగా బహుజనసేనలో పని చేస్తున్నాడని చెప్పారు దేశంలో,రాష్ట్రంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమో క్రసీ బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ ముందుకు సాగుతుం దని అసమానతలకు తావులేని నూతన సమాజ నిర్మాణం కోసం పోరాడుతున్న ఈ పోరాటాలను చూసి అనేక మంది పార్టీలో చేరుతున్నారని, అందులో భాగంగానే జోగులాంబ గద్వాల జిల్లా లో సీనియర్ బహుజన సేన అధ్యక్షునిగా కొనసాగుతున్న దానయ్య సీపీఐ ఎంఎల్ న్యూడెమో క్రసీలో చేరడం జరిగిందని కార్తీక్, హలీమ్ పాషాలు తెలిపారు. కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి, కొండాపురం నరసింహ, తిమ్మప్ప, దేవన్న, బుడ్డన్న, గోవిందు, రాముడు, తిమ్మన్న, వీరన్న ఉండవల్లి పరుశురాం, తదితరులు పాలుగోన్నారు.

## 108 అంబులెన్స్ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-ఉమ్మడి మహబూబ్నగర్ ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్



కల్వకుర్తి,జనవరి7( ప్రజా జ్యోతి):

జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ ఉచితసేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారుఉర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరును మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగిందికాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని తరలించాలన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని అన్నారు. ఉర్కొండ మండల కేంద్రంలోని అదేవిధంగా మండల పరిసర ప్రజలు అందరూ కూడా 108 సేవలను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి ,మల్లేష్, పైలెట్ ఇమ్రాన్, ఉన్నారు.

## బి.జె.పి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**భారతీయ జనతా పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు బందయ్య**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 07 :



బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ ముఖలు పాల్పడిన దాడిపట్ల చౌడాపూర్ బి.జె.పి మండల అధ్యక్షులు బందయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు. .కార్యాలయాలపై రాళ్ళు, కోడిగుడ్లు వేయడాలు ప్రజా స్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర్ఖత్వం చర్య అని కాంగ్రెస్ పార్టీ ముకలను బందయ్య హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసిన ట్లయితే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సినటు వంటి అవసరం ఉందని, అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు, అంతేకానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయ భ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని చౌడాపూర్ బందయ్య తెలిపారు.కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం..

## నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

**– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి, జనవరి 7 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి చేస్తే అందరి మేలు జరుగుతుందన్నారు .మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ కల్వకుర్తి చారకొండ మండలాల్లోని వివిధ గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి రూ.91.51 కోట్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. లింగంపల్లి నుంచి జిల్లెల్ల వరకు 2 కిలోమీటర్ల బీటీ రోడ్డు కు రెండు కోట్లు మంజూరు, జేడిపల్లి నుంచి ఎల్లికట్ట వరకు 3.6 కిలోమీటర్లు బీటు రోడ్ కు 2 కోట్ల 88 లక్షలు మంజూరు, కల్వకుర్తి వెల్దండ చారగొండ వివిధ గ్రామాలలో 18 బీటీ రోడ్ల లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున రోడ్లు మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో టి పి సి సి మెంబర్ మైసిగండి శ్రీనివాస్ గౌడ్ , మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# స్మశాన వాటికలో గంజాయి మొక్కల పెంపకం

**– స్థానిక యువకుడికి అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం**

**– దాడులు నిర్వహించి సుమారు లక్ష విలువగల గంజాయి మొక్కల స్వాధీనం యువకుడి బైండోవర్ చేసిన ఎక్సైజ్ పోలీసులు**

**–మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన**

జడ్చర్ల జనవరి 7 (ప్రజా జ్యోతి)



స్మశాన వాటికలో గంజాయి మొక్కలు పెంచుతున్న ఓ యువకుడిని అరెస్టు చేసి బైండోవర్ చేసినట్లు నియోజకవర్గంలోని మిడ్జిల్ ఎక్సైజ్ ఎస్సై నాగార్జున తెలిపారు. ఈ ఘటన మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన చోటుచేసుకుంది. జడ్చర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ నాగార్జున వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన బాబ్జి(20) గత కొన్నేళ్లుగా మిడ్జిల్ మండల కేంద్రంలో వెల్డింగ్ పనులు చేస్తూ వాళ్ల బంధువుల వద్ద ఉండేవాడు. గంజాయికి అలవాటుపడ్డ బాబ్జి ఎవరికి తెలియకుండా మిడ్జిల్ మండల కేంద్రంలోని బొందల గడ్డలో నాలుగు గంజాయి మొక్కలు పెంచాడు. దీంతో గంజాయి మొక్కలను పెంచిన యువకుడు రోజు బొంతల గడ్డకు వెళ్లి రావడానికి గమనించిన స్థానిక యువకులు అనుమానం వచ్చి బొందలగడ్డ చూడగా అక్కడ గంజాయి మొక్కలు ఉన్నట్లు వారు గుర్తించారు దీంతో వెంటనే స్థానిక పోలీసులకు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న ఎక్సైజ్ సిఐ విప్లవ్ రెడ్డి, ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో మిడ్జిల్ మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటికకు వెళ్లి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలో వెల్డింగ్ షాప్ లో పనిచేస్తున్న నిందితుడు బాబ్జిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి మిడ్జిల్ తాసిల్దార్ రాజు ముందు బైండోవర్ చేశారు. సుమారు లక్ష రూపాయల విలువైన గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. ఈ గంజాయి మొక్కల పెంపు విషయంలో నిందితుడికి ఎవరెవరు సహకరించారని ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో ఎంక్వయిరీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అయి నాగార్జున తెలిపారు. కాగా మిడ్జిల్ మండల కేంద్రంలో గంజాయి మొక్కల పెంపు విషయం మండలంలో హాట్ టాపిక్ గా మారింది ఈ మధ్య కొందరు యువకులు ఎలాంటి పని పాట లేకుండా జులాయిగా తిరుగుతూ ఎవరైనా మందలిస్తే వారిపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని దీనికి గంజాయి మొక్కలే కారణమై ఉంటాయని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఆర్యవైశ్య సమస్యలు అందరూ కలిసికట్టుగా పరిష్కరించుకోవాలి

**– ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ**

**– ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక**

కల్వకుర్తి,జనవరి 7 (ప్రజా జ్యోతి):



ఆర్యవైశ్య సమస్యలు అందరూ కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని నాగర్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు మండల శాఖ అధ్యక్షుడు కొండూరు గోవర్ధన్ పట్టణ అధ్యక్షుడు శివ జగదీశ్వర్ ల అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ హాజరయ్యారు ఎన్నికల అధికారులుగా విసనకర్రల చంద్రకుమార్ మేడిశెట్టి సురేష్ లు వ్యవహరించారు పట్టణ అధ్యక్షునిగా వాస శేఖర్ మండల అధ్యక్షునిగా గంధం ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా జూలూరు వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్, కల్వ మనోహర్, బొమ్మ ఆంజనేయులు, శ్రీధర్, పాపిశెట్టి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# కమిషనర్ కాంగ్రెస్ నాయకుడి మధ్య ఫోన్ వార్!

**–అసభ్యంగా మాట్లాడంటూ అలక**

**–కమిషనర్ కు అభిల్ లాల క్షమాపణ చెప్పాలంటు కార్మికుల ఆందోళన**

**–ఎమ్మెల్యే సర్ది చెప్పడంతో వెన్నుతిరిగిన కార్మికులు**

తాండూర్ జనవరి 7 ప్రజా జ్యోతి:




కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అభిలాల మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి ల మధ్య ఫోన్ వార్ పై వచ్చిన ఘటన మున్సిపల్ కార్మికులు ఆందోళనకు దిగే స్థాయికి చేరింది. మంగళవారం రోజు తాండూర్ మున్సిపల్ కమీషనర్ కు ఫోన్ కాల్ చేసిన కూడ మాట్లాడలేదని నిరుత్సాహానికి గురైన పట్టణ అధ్యక్షుడు మరో వ్యక్తికి ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడాడు అంటూ వాయిస్ కాల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో గందరగోళానికి గురిచేసింది. ఇట్టి విషయం తెలుసుకున్న కార్మికులు మున్సిపల్ కమిషనర్ ను అవమానపరిచే విధంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడాడని వెంటనే కమిషనర్ కు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలంటూ మండిపడుతూ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళన కార్యక్రమం వద్దకు వెళ్లిన కౌన్సిలర్ సోమశేఖర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిలు కార్మికులకు సర్ది చెప్పిన కూడ వినిపించు కోక పోవడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఫోన్ కాల్ చేసి జరిగిన విషయం తెలియజేయడంతో ఫోన్ కాల్స్ సంభాషణ పై తాను సమాచారం తీసుకుని పరిశీలిస్తానం టూ కార్మికులకు హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

# పోస్టల్ సాంపులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి జనవరి 07(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చిన్నతనం నుండే పోస్టల్ స్టాంప్ లపై అవగాహనా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము వికారాబాద్ మునిసిపల్ లోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో పోస్టల్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజులపాటు జరిగే ప్రత్యేక స్టాంపుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 7 నుంచి 9వరకు అనంతగిరి ఫెక్స్ పేరిట తపాలా శాఖ ప్రత్యేక స్టాంపుల ప్రదర్శనను నిర్వహిస్తుందని, జిల్లా లో మొట్టమొదటి సారిగా ఫిలాసఫీ ఎక్స్ బిషన్ మూడు రోజుల పాటు ఏర్పాటు చేయడము జరిగిందని, ఎస్ ఎ రైటింగ్ ,క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థులే, నేను కూడా నిత్య విద్యార్థి మాదిరి తెలుగు, కన్నడ భాషలు నేర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. మొదటగా సంస్కృతం నేర్చుకొన్నాను. సికింద్రాబాద్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టల్ శాఖ వారి అనంతగిరి పేక్స్ పేరిట కార్యక్రమం ఎన్నో విషయాలు నేర్పిస్తుందని అన్నారు. నా పదవ తరగతిలో వున్నప్పుడు మా పెదనాన్న ఇళ్ళు ఖాళీ చేసే సమయం లో వారి దగ్గర ఒక పుస్తకం చూసి ఆశ్చర్య పోయాను. ఆ పుస్తకం లో దాదాపు 100 స్టాంప్ లు చూసి ఎన్నో విషయాలు అవగాహనా తెచ్చుకోడానికి 30 నుండి 40 రోజుల వరకు సమయం పట్టిందని , నా చిన్నతనంలో సంవత్సరములో రెండు సార్లు పోస్ట్ కార్డు, స్టాంప్ చూసే వాడినని, ఒకటి రక్ష బంధన్, రెండు దసరా పండుగలకు మా బంధువుల నుండి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టల్ కార్డ్స్ వచ్చేవని,అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు జరుగుతు న్నాయ న్నారు. విద్యార్థులు అందరు చిన్న తనం నుండే పోస్టల్ స్టాంపుల పై పూర్తి అవగాహనా కలిపించుకోవాలని, అందరు ఇలాంటి కార్యక్రమాలు వీక్షించి, మీతోటి వారికి అందరికి తెలిపి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అనంతగిరి ఫెక్స్ లోగో తపాలా శాఖ అధికారులతో కలసి ఆవిష్కరణ చేశారు. తదుపరి గత కొంత కాలం నుండి సేకరించి ఏర్పాటు చేసిన ఫిలాసఫీ ఎక్స్ బిషన్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఎం బి ప్రసాద్, శ్రీనివాస్ పోస్టల్ శాఖ సిబంది , కేశవా రెడ్డి, న్యు గీతాంజలి, మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సౌకర్యం కల్పించేందుకే అమృత్2.0

**- ఇల్లు లేని పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇండ్లు ఇవ్వాలి**
**ఎంపి డికె అరుణ**



**కొడంగల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి న్యూస్ :**

ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు మంజూరు చేసిందని మున్సిపాలిటీలో ప్రజలందరికీ అతి తొందరలోనే మంచి నీటిని అందించేందుకు కృషి చేయాలని ఎంపీ, డీకే. అరుణ అన్నారు. మంగళవారం అమృత్ 2.0 పథకం కింద కోడంగల్ కు మంజూరైన మంచినీటి ట్యాంకు నిర్మాణానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలవుతున్నట్టే మన రాష్ట్రాన్నికి కూడా వస్తున్నాయన్నారు, గ్రామ పంచాయతీలకు , ఎన్ఆర్ఈజీఎస్, సిసి రోడ్లు, వైకుంఠ దామాలు, రైతు వేదికలకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయిన నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికలు అనంతరం ఎలాంటి ఆటంకం లేకుండా నిధులు వస్తాయి అన్నారు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పెద్ద ఎత్తున ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెట్టారన్నారు, కేంద్రం నుండి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న నిధులు ఇందిరమ్మ ఇంటికి ఆవాస్ యోజన ద్వారా వస్తున్న ఇండ్లను జత చేసి ఇస్తున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు పేరు పెట్టుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు, ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇస్తున్న ఇండ్లను ఆ పథకాన్ని రాష్ట్రంలో అదేవిధంగా కొనసాగించాలన్నారు, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేశారని ఆ కమిటీలలో ఒక పార్టీకి సంబంధించిన వారే కాకుండా అన్ని పార్టీల వారికి సంబంధించి ఉండే విధంగా కమిటీలు ఉండాలన్నారు, ఇండ్లు లేని పేదవారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు ఇవ్వాలన్నారు, రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇల్లు ఇచ్చి రాష్ట్రంలో అందరికీ ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గం లో నిష్పక్షపాతంగా నిరుపేదలందరికీ ఇక్కడి నుండే పార్టీలకతీతంగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి.మున్సిపల్ జగదీశ్వర్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్త బిజెపి నాయకులు పున్నం చంద్ లహోటి. బిజెపి టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్ , కౌన్సిలర్ శంకర్ నాయక్. కటకం శివకుమార్. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మునీర్ . ఎస్ఎం గౌసన్. తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయంలో నేటి నుండి ఏకాదశి ఉత్సవాలు

**అల్లాదుర్గం జనవరి 07 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. పురాతన ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. స్వామి వారి ఉత్సవాలలో భాగంగా 8)న సుదర్శన హోమం అభిషేకం గణపతి పూజ, రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి రాక,9) సుదర్శన హోమం, శ్రీనివాస కళ్యాణం, 10) గరుడసేవ, ఉత్తర ద్వారా స్వామి దర్శనం, అన్న ప్రసాదం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# రోడ్డు నిబంధనల పై అవగాహనా



**చేర్యాల ప్రజాజ్యోతి :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సిఐ శ్రీను, ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల పై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను, మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుం దన్నారు. ఇంట్లో మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహన దారులు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్, సీట్ బెల్ట్, అధిక వేగము, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు.

# బిజెపి కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంబటి బాలేష్ గౌడ్**



**దుబ్బాక, ప్రజా జ్యోతి**

నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతాం అని వారు అన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిచ్చి వేషాలు పనిచేయవు అని హెచ్చరించారు పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు ఈ సమావేశంలో నాయకులు మోర్గా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజి ప్రవీణ్ కుమార్ , గొల్ల శ్రీకాంత్, రమేష్ రెడ్డి, సంపంగి అశోక్, కారం కంటి రాజు, భరత్ చారి తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో రాష్ట్రానికి పేరు తేవాలి

**- రామాయంపేట క్రీడలకు నేలవు,**



ప్రజా జ్యోతి జనవరి 7

ఆటలు ఆరోగ్యానికి మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయని ప్రతి ఒక్కరూ ఆటలను సాధన చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే రామాయంపేట మాజీ ఎమ్మెల్యే అయిన మైనంపల్లి హనుమంతరావు అన్నారు రామాయంపేట పట్టణానికి చెందిన యువజ్యోతి ఆర్చరీ మరియు ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక విలువిద్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరమైన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సాధన చేసి రామాయంపేట మెదక్ పట్టణాలకే కాకుండా రాష్ట్రానికి కూడా జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో విలువిద్యలో మరి ఫుట్బాల్లో పేరు తీసుకురావాలని ఆయన అన్నారు సంబంధం ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరు క్రీడలు సాధన చేయడం వల్ల ఆరోగ్యం మరియు మానసిక శక్తి పెరుగుతుంది అన్నారు ఒత్తడి లేక గెలుపు ఓటముల పై అవగాహన పెరుగుతుందన్నారు సీఎం రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో ప్రతిభ కనబరిచి నా కస్తూరి హర్షవర్ధన్ ఆయన ప్రశంసించారు జాతీయస్థాయిలో ఫుట్బాల్ క్రీడాకారుడు శరత్చంద్ర బుల్లెట్ ను కూడా ఆయన ఆశీర్వదించారు హైదరాబాద్ ఫుట్బాల్ టోనీలో ప్రతిభ చూపిన యువజ్యోతి క్రీడాకారులు పాటు భానుదాస్ అభిరామ్ గోపాలస్వామి తదితరులకు క్రీడా ధృవపత్రాలు అందజేశారు అంతకుముందు ఆయన శివ జ్యోతి ఆర్చరీ ప్రాథమిక శిక్షణ కేంద్రాన్ని బాణం వేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు శ్రీధర్ రెడ్డి శివ ప్రసాద్ రావు శంకరయ్య కుమార్ సాగర్ మార్నింగ్ స్టార్స్ రామాయంపేట క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బసనపల్లి మల్లేష్ రెడ్డమైన నరేష్ చింతల స్వామి బాలకృష్ణ సుంకోజి దామోదర్ అమరేందర్ రావు దోమకొండ యాదగిరి నమూళ్ళ సందీప్.

## టీపీటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరించిన ఎంఈవో




సిర్గాపూర్ జనవరి 07 (ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2025 సంవత్సర నూతన క్యాలండర్ ఎంఈవో నాగారం శ్రీనివాస్ ఆవిష్కరించారు. సిర్గాపూర్ మండల అధ్యక్షులు ఎమ్ఏ. రహీమ్, ప్రధాన కార్యదర్శి థౌర్యా నాయక్ మండలంలోని ప్రతి పాఠశాలకు తమ యునియన్ క్యాలండర్ ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులకు మేలు జరగాలని, పిల్లలకు మంచి విద్యను అందించేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని, మండల స్థాయిలో ఉపాద్యాయుల సమస్యలను ఎంఈవో దృష్టికి తీసుకొరావాలన్నారు. జిల్లాలోని సిర్గాపూర్ మండల పరిధిలోని విద్యారంగంలో ముందుండి అందరు సమిష్టిగా కృషి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ ఉన్నత పాఠశాల ఉపాద్యాయ బృందం, లక్ష్మణ్, నీహారిక, నిర్మల, మహేందర్, మధుకర్ రెడ్డి, లక్ష్మి, అంబల్ల శ్రీరాం, గట్టు రాంచందర్, సంతోష్ కుమార్, గురునాథ్, వడిత్య సచిన్, మఠం పద్మావతి, తాడూరి రమ్య, జయ ప్రకాష్, మారుతి, ఓమ్నాథ్, యూనియన్ ప్రతినిధులు రహీమ్, థౌర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ మండలంలో పల్లె దవఖానలు ప్రారంభోత్సవం







**- బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నేతల హొరాహొరి నినాదాలు**

**- రసభస మధ్యనే పల్లె దవఖానాల ప్రారంభం**

**- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి07:

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని మంగళవారం రోజు జాదరావు పల్లి మరియు రేనివట్ల గ్రామంలో గ్రామంలో పల్లె దవాఖానాలను ప్రారంభించారు.రేనివట్ల గ్రామంలో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు కార్యకర్తలు హొరాహొరీ నినాదాలు. సుమారుగా 30 నిమిషాల పాటు నువ్వా నేనా అన్నట్టు హొరావూరిగా నువ్వా... నేనా అన్నట్టు నినాదాలు చేసుకుంటూ పల్లె దవాఖానను ప్రారంభించారు.గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం ఇతర లోపాలు గుర్తించి మందులు ఇవ్వాలన్నారు. పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వీటి ఏర్పాటు ఉద్దేశ్యం నెరవేరేలా ఇక్కడి అధికారులు పని చేయాలన్నారు. మండలంలోని రేణివట్లలో బీ జే పీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటా పోటీ నినాదాలు చేశారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జీ తిరుపతి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, పీఏసీఎస్ చేర్మెన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రమేష్ రెడ్డి,విరేశ్ గౌడ్, దుప్పటి కట్టు మాజీ సర్పంచ్ వెంకటయ్య, బిజెపి భవాని శంకర్ వెంకటయ్య విజయభాస్కర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి,రాజు గౌడ, సాయిలు, రఘు, భారత్, బీ జే పీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్న సందర్భంగా వారికి అల్పాహారం అందిస్తున్న దాత



**- దాతల ఔదార్యం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్పాహారం**

**- అందిస్తున్న దళిత బహుజన నాయకులు సంభగ యాదగిరి**

రాయపోల్ జనవరి 7 ప్రజా జ్యోతి

పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి ఉదయం పూట అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు వచ్చారు. దౌల్తాబాద్ మండలం హిందూ ప్రియాల్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఎవరైనా దాతలు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయులు కోరగా ఇందుకు స్పందించిన దళిత బహుజన నాయకులు ముందుకు వచ్చి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం పూట అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చినట్లు సంభాగా యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్. ఉపాధ్యాయులు షకీల్ పాషా. నరసింహులు. సుధాకర్ మైపాల్. జంపన్న. మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన: ఎస్సై వెంకట్ రెడ్డి

**- నేటి విద్యార్థులే రేపటి పౌరులు ఎస్సై వెంకట్ రెడ్డి**

**- సమాజంలో ఉన్నత స్థానంకు ఎదగాలి**

**- సమాజంలో పెద్దవారిని గౌరవించాలి**



సిర్గాపూర్ జనవరి 07(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్సై వెంకట్ రెడ్డి మంగళవారం భద్రతాపరమైన, మంచి చెడు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో పెద్దవారిని గోరవించాలి, ఉన్నత స్థానంకు ఎదగాలన్నారు. మంచి చెడుని గ్రహించాలి, చెడు వెసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే తోటి విద్యార్థులతో ప్రేమతో కలసి మెలసి ఉండాలి, ద్వేషన్ని వదులుకొని ప్రేమానురాగాలతో కలసిమెలసి ఉండాలి. తోటి వారికీ సహాయం చెయ్యాలి. సెల్ ఫోన్ ద్వారా మంచిని కోరుకోవాలి చెడును కాదు. సెల్ ఫోన్కు బానిస కావడం అంటే దుర్వ్యసనాలకు దగ్గర కావడం వల్ల జీవితం సర్వనాశనం అవుతుందని అన్నారు. అందుకని సమాజంలో బాగా చదువుకొని ఉన్నత స్థాయిని చేరుకోవాలన్నారు. మంచిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రాజు రాథోడ్, పోలీస్ సిబ్బంది సీతారామ్, ప్రశాంత్, ఉపాద్యాయులు లక్ష్మణ్, మధుకర్ రెడ్డి, సంతోష్ కుమార్, గురునాథ్, నాగభూషణం, మహేందర్, శ్రీరామ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న కాలువలను త్వరితగతిన పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందిస్తాం

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- బీఆర్ఎస్ చేసిన ఆర్థిక విధ్వంసంతో ఖజానా ఖాళీ
- ఎంపీగా పదేళ్ళు అభివృద్ధి చేయని ఎమ్మెల్యే నేడు ధర్నా చేయడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం



రాయపోల్/ దౌల్తాబాద్,జనవరి7( ప్రజా జ్యోతి):

పదేళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధి చేయని బిఆర్ఎస్ నాయకులు నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన దౌల్తాబాద్ మండలంలో పర్యటించి సూరంపల్లి, ముబారస్పూర్, గాజులపల్లి గ్రామాల్లో 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు ప్రారంభించడంతో పాటు సూరంపల్లి దొమ్మాట గ్రామాల మధ్య అసంపూర్తిగా ఉన్న కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల వ్యక్తిగత సంపద పెంచుకోవడానికే ప్రాదాన్యత ఇచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించారని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి వేసిన రోడ్డు తప్ప బిఆర్ఎస్ హాయంలో ఒక్క రొడ్డు వేయలేదని విమర్శించారు. ఆర్థిక విద్వంసం చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు ఎం మొఖం పెట్టుకొని ధర్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ఉన్న పదేళ్ళు ఏనాడు దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, నేడు ఎమ్మెల్యే గా గెలిచినా చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేతగాని నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. సంపదను దోచుకోవడంలో ఉన్న శ్రద్ధ అభివృద్దిలో చూపకపోవడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు పన్నెండు వేల పెట్టుబడి సాయం చేయడానికి ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇప్పటికే ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రుణమాఫీ వంటి హామీలను నెరవేర్చి ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడిందని నిరూపించుకొన్నామన్నారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని దుబ్బాక ను మళ్ళీ అభివృద్ధి బాట పట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, ఆది వేణుగోపాల్ రాయపోల్ మండల అధ్యక్షుడు సుధాకర్,మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల శ్రీనివాసరావు,టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పడాల మల్లేశం,సంపత్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి,లలిత కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్, అమరేందర్ రెడ్డి,బొరోళ్ళ స్వామి,రామస్వామి,పంచమి కుమార్, మైసిగారి శ్రీను,ఇమ్రాన్,శ్రీనివాస్ గౌడ్,తలారి నరసింహులు,యాదగిరి, సాయిలు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

అక్బర్ పేట భూంపల్లి,ప్రజా జ్యోతి



అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ నిన్న బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని అన్నారు. రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద ఎకరానికి 12,000 రూపాయలు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. అలాగే భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఇవ్వడం హర్షించేదగ్గ విషయమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆర్థిక విధ్వంసం ద్వారానే ఈరోజు రైతులకు 15000 కాకుండా 12000 రూపాయలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో సంపదను సృష్టించి పేదలకు పంచడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల భాగస్వామ్యంతో మల్లన్న సాగర్ ను నిర్మిస్తే ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వడానికి గత ప్రభుత్వం కాలువలు తీయలేని అసమర్థులని అలాగే పక్కనున్న సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు ప్రధాన కాలువల ద్వారా నీళ్లు తీసుకుపోయి అక్కడ పిల్ల కాలువలను కూడా పూర్తిచేసి నీరు అందించిన చరిత్ర మరిచిపోయిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రోజు దుబ్బాక పిల్ల కాలువలు గుర్తుకు రావడం హాస్యాస్పదమని తెలిపారు. రైతులు ఎవరు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని తెలిపారు. గతంలో ఇక్కడ ప్రాంత రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని స్వయంగా అప్పటి బి ఆర్ ఎస్ ఆర్థిక మంత్రి హరీష్ రావు , ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పి ఇవ్వలేరని రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక రైతాంగానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్, ఏలూరి కమలాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దుజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కడవెరుగు నాగరాజు, ఉప్పరి యాదగిర, మధుగని వెంకట్ యాదవ్, బోయిని పరశురాములు, ధ్యావర మైపాల్ యాదవ్, గొరిమిండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- బిజెపి బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్




కల్వకుర్తి ,జనవరి 7 (ప్రజా జ్యోతి)

బీసీలకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ అన్నార. మంగళవారం బీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఇబ్రహీం కి వినతి పత్రం అందజేశారు. అనంతరం నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డి కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రచార సభలో రాహుల్ గాంధీ బీసీ సమస్యలపై స్పందించి రాష్ట్రంలో అధికారం వచ్చిన వెంబడే బీసీల సమస్యలను పరిష్కరిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు పెంచుతామని, బీసీ లకు సబ్ ప్లాన్ నిధులు జ్యోతిబా పూలే పేరుతో అసెంబ్లీలో అధిక నిధులు మంజూరు చేయిస్తామని, ఎంబిసి కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, చేతి కులవృత్తులకు సొసైటీలు ఏర్పాటు చేస్తామని ఇలా అనేక వాగ్దానాలు బీసీలకు మాట ఇచ్చి ఎన్నికలలో ఓట్లు దండుకున్నారన్నారు . వెంటనే బీసీల సమస్యలను పరిష్కరించాలని, బీసీల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం చెందారన్నారు సమస్యలను పరిష్కరించలేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి బీసీ మూర్చ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, బాబీ దేవ్, గంగాధర్, నరేష్ గౌడ్, రాజశేఖర్, మహేందర్, వెంకటేష్, శివరామకృష్ణ, లక్ష్మీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి




(ప్రజా జ్యోతి): జనవరి/7/

కృష్ణ మండలం పరిధిలోనిగుడెబల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరు ఈసర్వేకు సహకరించాలని ఎంపీడీవో జానయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నాము మాకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు ఎలాంటి అపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య కోరారు.

## రైతు భరోసా ఎకరాకు 15000 ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**




కల్వకుర్తి, జనవరి 7 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 6 గ్యారంటీలలో భాగంగా రైతులకు రైతు భరోసా క్రింద సంవత్సరానికి ఎకరాకు 15 వేలు ఇస్తామని ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎకరాకు 12000 ఇస్తామని చెప్పడం చూస్తే ఒక రకంగా రైతులను మోసం చేసినట్లేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రైతులందరికీ రుణమాఫీ చేశాము అని చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వం ఎక్కడ కూడా రెండు లక్షల వరకు ఉన్న రైతులకు ఎవరికి రుణమాఫీ కాలేదని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవో శ్రీనివాస్ కి రెండు లక్షల వరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలి రైతుబరోస కింద సంవత్సరానికి ఎకరాకు 15000 ఇవ్వాలని డిమాండ్ తో కూడిన వినత్రపత్రాన్ని అందజేశారు. లేదంటే రాబోయే రోజుల్లో రైతుల తరఫున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు, .ఆంజనేయులు జిల్లా నాయకులు పరశురాములు బాల్రెడ్డి, కిషోర్, బాలస్వామి, జమాలుద్దీన్, రామకృష్ణ, అశోక్, చెన్నయ్య, భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే కి రుణపడి ఉంటాం

**- మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు**



కల్వకుర్తి, జనవరి 7 (ప్రజా జ్యోతి)

గ్రామ అభివృద్ధికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి రుణపడి ఉంటామని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న బిటి రోడ్డు కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లెల్ల నుండి యంగంపల్లి వరకు 2కిలోమీటర్ల బీటి రోడ్ మంజూరు కావడం జరిగింది. బిటి రోడ్డును మంజూరు చేసిన ందుకు ఇరు గ్రామాల ప్రజల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# పట్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 లక్షల రూపాయలతో పాఠశాల లో పలు అభివృద్ధి పనుల పై సమీక్ష

**- సమావేశంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు**
**- తెలుగు భాషకు ఉన్న గొప్పతనం మరే భాషకు లేదు**
**- కంచనపల్లి గ్రామ అభివృద్ధి పై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- ఎంపీ రఘునందన్ రావు**

కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 7

పట్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం మంగళవారం రోజున నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సమీక్ష సమావేశంలో రఘునందన్ రావు మాట్లాడుతూ తెలుగు భాషకు ఉన్న గొప్పతనం మరే భాషకు లేదన్నారు ఏ భాష నేర్చుకున్న విద్యార్థులు తెలుగు భాష మాట్లాడాలని తెలిపారు తెలుగు భాష కళ్ళలాంటిది అన్నారు విద్యార్థులు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగం వైపే వెళ్లాలని ప్రత్యేకంగా విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు పట్లూరి ఫౌండేషన్ సభ్యులు గ్రామ అభివృద్ధి కి చేస్తున్న పనులు అభినందనీయమన్నారు పట్లూరి బాలకృష్ణ రావు అమెరికాలో స్థిరపడినప్పటికీ తన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామంలోనే కాకుండా మండలంలో కూడా పలు దేవాలయాలకు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు డబ్బులు ఎన్ని ఉన్నా దానం చేసే గుణం అందరికీ ఉండదన్నారు పట్లూరి బాలకృష్ణ రావు కంచన్పల్లి గ్రామస్తుడు కావడం గ్రామస్తులు చేసుకున్న పుణ్యమన్నారు 60 లక్షల రూపాయలతో పాఠశాల ప్రహరీ గోడ బాత్రూం టాయిలెట్స్ రెండు తరగతి అదనపు గదుల నిర్మాణం చేయాలని అదేవిధంగా ఎంపీ కోటాలో రానున్న బడ్జెట్లో రెండు తరగతి గదులకు నిధులు మంజూరు చేస్తానని హనుమాన్ దేవాలయం నుండి




లింగంపల్లి రోడ్డు వరకు బీటి రోడ్డుకు తన వంతు కృషి చేస్తానన్నారు పట్లూరి బాలకృష్ణ రావు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా లక్ష్యమని దేవుడిచ్చిన వరమని తెలిపారు గ్రామ అభివృద్ధికి గ్రామస్తుల సహకారంతో మరెన్నో అభివృద్ధి పనులు చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు ఇప్పటికే మండల స్థాయిలో పలు గ్రామాల దేవాలయాల అభివృద్ధి కోసం సహాయం చేయడం జరిగిందన్నారు భగవంతుడు శక్తినిచ్చిన మేరకు గ్రామాన్నిఅభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్లూరి ఫౌండేషన్ సభ్యులు తిరుపతిరావు నిమ్మద్ రావు జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మండల విద్యాధికారి బాలరాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్ ప్రముఖులు వోల్దాస్ మల్లేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి బిజెపి నాయకులు రాజేందర్ రాకేష్ గ్రామ ప్రముఖులు సుధాకర్ లక్ష్మణ్ కేశవరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎసెందర్ రెడ్డి గ్రామ పెద్దలు చిన్నలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో.. మల్లికార్జున స్వామి 14వ వార్షికోత్సవం



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

పట్టణ సమీపంలోని మల్లికార్జున స్వామి 14వ వార్షికోత్సవం మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వార్షికోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి నాగెల్లి ఒడిబియ్యం ,ఒగ్గు కథ నిర్వహించారు. ఈ వార్షి కోత్సవానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు హాజరయ్యారు. అనంతరం కేతకి భ్రమరాంబ, మరకత మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లేల చూడాలని స్వామివారిని కోరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఒడి బియ్యం,ఒగ్గు కథ మల్లికార్జున స్వామి వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు స్వామివారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్న ప్రసాద వితరణలో పాల్గొని,శ్రీ కేతికి భ్రమరాంబ,మల్లికార్జున స్వామి వారి వివాహ వార్షికోత్సవ ఒగ్గు కథలో లీనమయ్యారు. భవిష్యత్తులో ఆలయ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తాం కౌన్సిలర్ గోడ రాజేందర్ మాట్లాడుతూ...యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మరకత మల్లికార్జున స్వామి 14 వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు నాగేల్లి ఒడిబియ్యం,ఒగ్గు కథలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ఉత్సవాలను విజయవంతం చేశారు. ప్రతి ఏటా గత 14 సంవత్సరాలు గా ఆలయ ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఈ జాతర ఉత్సవాల్లో నర్సాపూర్ పట్టణ ప్రాంత ప్రజలు పాల్గొని, అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో మల్లికార్జున స్వామి వార్షికోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని పేర్కొన్నారు.నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ రాజు యాదవ్,ఆశన్న గారి దేవేందర్ యాదవ్,కుమార్ యాదవ్,మహేందర్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,సుధీర్ యాదవ్,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# కేజీవీబీ హాస్టల్ విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి





-రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించిన

- జిల్లా పంచాయతీ అధికారి దేవిక దేవి.

రాయపోల్ జనవరి 7 ప్రజా జ్యోతి

గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కారం చేయాలని పారిశుద్ధ్యం మంచినీరు పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవికా దేవి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలోని జిల్లా పంచాయతీ అధికారి దేవిక దేవి రాయపోల్ మండల కేంద్రం తోపాటు లింగారెడ్డిపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే సహించేదిలేదని అన్నారు. లింగారెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, గ్రామంలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. రాయపోల్ గ్రామ పంచాయతీలో కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడారు.హాస్టల్ లో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులంతా హాస్టల్ లో సౌకర్యాలు బాగున్నాయని భోజనం బాగుందని తెలిపారు. హాస్టల్ గదులు మాత్రం ఇరుకుగా ఉన్నాయని చదువుకోడానికి, పడుకోవడానికి ఒకే గదులు ఉండడం ఇబ్బందిగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి దేవిక దేవి రాయపోలు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పనుల గురించి సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల పట్ల ఏ విధమైన నిర్లక్ష్యం వహించకూడదని తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పాఠశాలలు, హాస్టల్లోని విద్యార్థులకు మంచినీటి సరఫరాలో ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోతరాజు బాలయ్య , ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి




- షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు
- జాతీయ రహదారుల భద్రతా మహోత్సవాలు
- పరిశ్రమలలో పనిచేస్తున్న వాహనాల డ్రైవర్లకు సూచనలు

నందిగామ, జనవరి 07(ప్రజాజ్యోతి):

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్, ప్రతి వాహనదారుడు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు అన్నారు. మంగళవారం జాతీయ రహదారుల రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా ఈ ప్రాంతంలోని అనేక పరిశ్రమల్లో వాహనాలకు సంబంధించి డ్రైవర్గా పనిచేస్తున్న వారికీ ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసులు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారితో మాట్లాడుతూ.. ప్రమాదాలు ఎక్కువగా జరిగే పరిస్థితులను అర్థం చేసుకొని అందుకు కారణాలను చర్చించారు. హైవే ప్రమాదాల వల్ల చాలామంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రమాదాల నివారణకు కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. గరిష్ట వేగపరిమితిని అమలుచేయా లని, అధికవేగంతో ప్రయాణించే వాహనాను సీసీటీవీల ద్వారా గుర్తించి జరిమానాలను విధించాలన్నారు. ప్రమాదకరమైన మలుపులు, స్కూల్ జోన్లు, రోడ్డు పనులు జరుగుతున్న ప్రాంతాలలో హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు క్వాలిటీని మెరుగుపరుస్తూ ఎప్పటికప్పుడు గుంతలను సరిచేయాలని చెప్పారు. సీట్బెల్ట్, హెల్మెంట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణ నష్టం నివారించవచ్చని, వీటిని కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. హైవేలపై అత్యవసర మెడికల్ సెంటర్లు ఏర్పాటుచేయడం, ప్రమాదాలు జరిగిన వెంటనే వైద్యం అందించేందుకు అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉండాలని కోరారు. కీలక ప్రాంతాలలో సీసీటీవీ మానిటరింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతరం డ్రంకెన్డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని ఇందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ డీకే అరుణమ్మకు స్వాగతం పలికిన టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్



కొడంగల్ జనవరి 7 ప్రజా జ్యోతి న్యూస్ :

ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ప్రారంభించేందుకు మంగళవారం కోడంగల్ నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ఎంపీ డీకే అరుణమ్మకు బిజెపి టౌన్ ప్రెసిడెంట్ గంటి సర్వేశ్ ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన. డిసిసి జనరల్ సెక్రటరీ పి చంద్రశేఖర్ రెడ్డి.



కల్హే ర్.7. జనవరి ప్రజా జ్యోతి..

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారుకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును. మంగళవారం డీసీసీ జనరల్ సెక్రటరీ పి.చంద్రశేఖర్ రెడ్డి లబ్ధిదారులైన పోషబోయిన షేక్ అవ్వ కు ఆసుపత్రి అత్యవసర ఖర్చులకు మంజూరైన. ముఖ్యమంత్రి సహాయ నిధికీ దరఖాస్తు చేసుకోగా రూ. 45వేలు మంజూరైనట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ.వంటి పథకాలను ప్రవేశపెట్టిందని. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అత్యవసర చికిత్స పొందుతున్న రోగుల కొరకు తక్షణ సాయం కొరకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నాం తెలంగాణ ప్రభుత్వం తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వీర్ శెట్టి, అలిగే నాగరాజ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో ఉరివేసుకొని వ్యక్తి మృతి.

కల్హే ర్. 7.జనవరి. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రం కల్హే ర్ లో ఉరివేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన బీబీపేట్ లో జరిగింది. కల్హే ర్ ఎస్.ఐ వెంకటేశ్ తెలిపిన వివరాలు.. మండలంలోని బీబీ పేట గ్రామానికి చెందిన కురుమ గంగారం (45 )వయసు కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య సాయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం మొత్తం పంపించడం జరిగింది. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేస్తామని తెలిపారు. మృతుని యొక్క వివరాలు మరియు కేసు పై పూర్తి దర్యాప్తు చేసి వివరాలు అందిస్తామని తెలిపారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం..!

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నందిగామ, జనవరి 07(ప్రజాజ్యోతి):

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన గొప్ప వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన జాకారం కృష్ణయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, రవీందర్ గౌడ్, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి )

విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ ఇంచార్జి శంకర్, రిపోర్టర్ మధు , స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడు తూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ. .నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా విశాలాంధ్ర దినపత్రిక పనిచేయడం అభినందనీయ మన్నారు. రానున్న రోజుల్లో విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , న్.ఎం. సి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి )

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన "దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ" లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల



కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులులతో కలెక్టర్ సమీక్ష
- గ్రామాలలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి
- అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- ఫిర్యాదులు రాకకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి

సంగారెడ్డి, జనవరి 07 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగతవిచారణ జరిపి,గ్రామసభలలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయ్యే ఎలా అధికారులు చూడాలన్నారు. జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి



కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు .డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

చేవెళ్ల జనవరి 07(ప్రజా జ్యోతి):



విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం, సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం, సీఐ భూపాల్ శ్రీధర్ నిత్యజీవితంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ట్రాఫిక్ పోలీసుల ముఖ్య విధులైన రోడ్డు ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఎన్ఫోర్స్మెంట్లలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ లైన్ వద్దనే రోడ్డు దాటాలని సెల్ఫోన్ మాట్లాడుతూ రోడ్డు దాడకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని వారికి వాహనాలు ఇచ్చిన వారితో పాటు తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకుని వేగ నియంత్రణ పాటించాలని మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ప్రతి ఒక్కరితో మా వాహనాలకు ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో పాటు లైసెన్స్ ఉంటేనే వాహని బయట తీయాలని లేనియెడల ప్రమాదాలు జరిగినప్పుడు వారికి ఇన్సూరెన్స్ వర్తించదని సూచించారు. త్రిబుల్ రైడింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటిని నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాల నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నప్ప రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ అశోక్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి, దొంగతనాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు అవసరం..

- పెరుగుతున్న నిఘా నేత్రం.. జనం భద్రం.. బాలానగర్ లో సీసీ కెమెరాలతో తగ్గుతున్న నేరాలు..
- ఇంటి యజమానులకు సీసీటీవీ అవగాహన కల్పించిన
- బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు...



బాలానగర్, జనవరి 07 (ప్రజా జ్యోతి) :

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలిని ఇంటి యజమానులకు సీసీటీవీ అవగాహన కల్పించే సదస్సును బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నిర్వహించారు. అదేవిధంగా బేతేసదా ప్రార్థన మందిరంలో ఇటీవల ఏర్పాటు చేసినా సీసీటీవీ కెమెరాలను ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ హాజీ మియాతో కలిసి ప్రారంభించారు. ఈ సదస్సుకు అనేక మంది ఇంటి యజమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అవసరమని ఏసీపీ అన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, "ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పి. రవి కృష్ణ, గోపాల్, సత్యపాల్, కిషోర్ కుమార్, నయీమ్, పరంజ్యోతి, బెంజమిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము ను దుర్వినియోగం చేసిన కేటీఆర్ ఇప్పటికైనా నిజం వొప్పుకోవాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....




కూకట్ పల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :

ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి అంకారపూరితమైన మాటలు మాట్లాడిన కేటీఆర్ ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కేటీర్ ఏసీబీ, ఈడీ అధికారులకు సహకరించి నిజాయతీ నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజా ధనం పణంగా పెట్టి, దొరలు కోట్లు దోచుకోవాలే.. ఇదే ఫార్ములా ఈ రేసుకి కారణం! తెలంగాణ సర్కారు. ఎఫ్ఈవో లండన్, గ్రీన్ కో మధ్య త్రై పాక్షిక ఒప్పందం 2002 లో జరిగిందని, బిఆర్ఎస్ కు గ్రీన్ కో అనుబంధ సంస్థల నుంచి రూ. 49 కోట్లు అదే ఏడాదిలో వచ్చాయని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో దేశంలో అత్యధికంగా వసూలుకు పాల్పడిన పార్టీ ఏదన్న ఉంది అంటే అది బిఆర్ఎస్ మాత్రమే. అత్యధికంగా ఎలక్ట్రోరల్ బాండ్ల, ఫండ్ రూపంలో వసూలు చేసిన పార్టీ దేశంలో ధనిక ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. రూ. 55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే .. దానిపై ఈడీ విచారణకు పిలిచిందన్నారు. నాడు తొడకొట్టి సవాలు చేసిన కేటీర్ ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.విచారణ తప్పించుకు నేందుకు దొంగ సాకులు..లాయర్ ఉంటేనే వస్తానంటూ పారిపోయిన డ్రామారావు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం పెట్టిన కేసులో ఏముంది లొట్టపీస్..అన్న కేటీర్ ఏసీబీ విచారణకు ఎందుకు బయపడుతున్నారని అన్నారు. ఈ ఒప్పందానికి ఎలాంటి చట్టబద్ధత లేదని, అనుమతి లేని ఒప్పందంతో పాటు ఫార్ములా రేస్ జరగకముందే.. ఆ కంపెనీకి హెచ్ఎండీఏ అడ్వాన్సులు కూడా ముట జెప్పింది అని, కేటిఆర్ ఆదేశాలతో గత ఏడాది (2023 అక్టోబర్ లో) హెచ్ఎండీఏ రూ. 55కోట్లు ఆ కంపెనీకి అడ్వాన్సులు చెల్లింపులు చేసింది. ఈ చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి, కేబినెట్ నుంచి, ముఖ్యమంత్రి నుంచి, మంత్రుల నుంచి ఎలాంటి ఆమోదాలు లేవు అని, ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. కోడ్ ఉన్నపుడు అడ్వాన్సు చెల్లింపులు చేయటం, చాటు మాటూగా రూ.55 కోట్లు ముట్టజెప్పడం వెనుక కేటీఆర్ కీలక పాత్ర పోషించినట్లు స్పష్టమౌతుంది అన్నారు. డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం రాగానే ఆ రేసు నిర్వహణను రద్దు చేసిందని, రూ.55 కోట్ల అడ్వాన్సులు తిరిగి ఇచ్చేఎందుకు ఫార్ములా రేస్ కంపనీ నిరాకరించింది అని అన్నారు. అవి ఎలా చెల్లించారు, ఎవరు చెల్లించారని ఆరా తీయటంతో డొంకంతా కదిలింది అన్నారు. ఏసీబీ హాజరు కావాలని కేటీర్ ని కోరితే, హాజరుకాకుండా డ్రామాలు చేశారని, తన నటన విశ్వరూపాన్ని ప్రదర్శించి మహా నటుటుడు గా నిరూపించుకున్నారని ఎద్దేవా చేసారు. ఏసీబీ దగ్గరేమో లాయర్ లేకుంటే రానంటూ డ్రామా.. ఈడీ దగ్గరేమో విచారణకు రాలేనంటూ డ్రామా తప్పు చేయకుంటే ఈ డ్రామాలు ఎందుకో అని అన్నారు.

# ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్



చేవెళ్ల ప్రజా జ్యోతి

ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అబ్దుల్ గని, ఎల్లన్న, ఊరడి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కౌన్సిలర్ పాలకృష్ణ



కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి )

నూతన సంవత్సరం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కౌన్సిలర్ పాలకృష్ణ , మార్వాడి సమాజం ప్రతినిధులు,నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి మహేష్ తదితరులు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం. నాగభూషణం



కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ కు చెందిన డా.పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా.పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాని అందజేశారు. ఈ సందర్భంగాడా. పెండెం. నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు చాలా ధన్యవాదాలు తెలియ జేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు ,సామల వెంకటేశం , ఒడిచేర్ల మారుతి, వల్లకాటి శ్రీను , విష్ణు , గోవర్ధన్ , ఆంజనేయులు గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భరోసా ఉన్న మహిళాగా ఉండండి

కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈరోజు గ్రాన్యూల్స్ కంపెనీ మరియు ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష మరియు అవగాహన శిబిరంను జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమంను ప్రారంభించిన పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్ మరియు ఏఐజీ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మొబైల్ ఉమెన్ క్యాన్సర్ స్క్రీన్ సెంటర్ ను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.. ఈ సేవలు విస్తరించాలని వారు ఆకాంక్షించారు. తనవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంటి అరుణ నాగరాజు, కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, డియంహెచ్వో డా.రఘునాథ్ స్వామి, గ్రాన్యుల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, ఏఐజీ హాస్పిటల్ డా.ప్రజ్ఞా చిగురుపాటి, సీనియర్ నాయకులు మోర అశోక్, యువ నాయకులు విష్ణు యాదవ్, ఉపాధ్యాయులు రాజేష్, మరియు డాక్టర్లు, ఆశా వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ప్రభుత్వాలకు వారధి దినపత్రికలు

**- బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 07(ప్రజా జ్యోతి):**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా దిన పత్రికలు ఉండాలని చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై నిర్భయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా జ్యోతి దినపత్రిక 2025 క్యాలెండర్ ను మంగళవారం బిజెపి సీనియర్ నాయకులు మాల్గరి రమణారెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రతి అక్షరం ప్రజల కోసం నినాదంతో ప్రజా జ్యోతి దినపత్రిక విజయవంతంగా ముందుకు సాగాలని కోరారు. అనతి కాలంలోనే ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజలకు చేరువైందన్నారు. 2025 సంవత్సరంలో కూడా ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అలీ, నర్సింలు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ....



**కూకట్ పల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి, జగద్గిరిగుట్ట క్షత్రియ సమాజ్ క్యాలెండర్ ను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకెపూడి గాంధీ మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, 121 డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ సంఘం అధ్యక్షుడు కె హనుమంతరావును అభినందిస్తూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్కె సమాజ్ అధ్యక్షుడు కే హనుమంతరావుతో పాటు సీనియర్ నాయకులు చల్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీ కాంత్, సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డీ నాగేందర్, కోశాధికారి జి శివ, అడ్వైజర్స్ ఎం నాగరాజు, డీ. దశరథ్, సభ్యులు బీ రఘు డి మానిక్, జె లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ గుప్త, రంగారెడ్డి, రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...

**కూకట్ పల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కేటీఆర్ కాలనీలో తెలంగాణ ప్రభుతం అదేశాలమేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మున్సిపల్ అధికారులతో కలిసి మంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు పొందుపరచడం జరుగుతుందని అన్నారు. సొంత స్థలం ఉండి లేదా రేకుల ఇల్లు ఉన్న లబ్ధిదారులను ఎంపికచేసి వారు స్లాబు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపునుండి ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయం అందించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్,



వెంకటేష్, షకీల్ మున్నా, నరసింహులు, గౌస్, యాకుబ్, అలీ, ఇస్మాయిల్, నాయక్, సి.ఓ ముస్తఫా, సౌందర్య, కృష్ణవేణి, వనజ, మున్నీ, లలిత, రషీద, వరలక్ష్మి, అరుణ కుమారి, మంజుల, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# హామీలపై నిలదీసినందుకే కేటీఆర్ పై కేసులు

**- అభివృద్ధి చేయలేక ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం**

**- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**

**శేరిలింగంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్ర పూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఏనాడో కేటీఆర్ వెల్లడించారని తెలిపారు.ఉద్యమంలో ఇలాంటి కేసులను ఎన్నో చూసి వచ్చారని, రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడేవాళ్లు ఎవరూ లేరన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన కేటీఆర్ పేరును జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి చేయని తప్పును జరిగినట్లుగా చూపించే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు కేసులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ పలు సార్లు చెప్పారన్నారు. గ్రీన్ కో కంపెనీకి ప్రభుత్వం నుంచి ఎలాంటి సొమ్ము వెళ్లలేదని, రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేసును పెడుతున్నారని కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు. విచారణను ఎదుర్కోవడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో భారాస నేతలపై కేసులను మరిన్ని పెట్టినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెట్టి వేధింపులకు గురి చేసేలా కుట్రలు పన్నుతున్నారని రవీందర్ యాదవ్ మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అడిగినందుకే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో ఇబ్బందులు పెట్టే వ్యవహారాలను చేస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. రేవంత్ ప్రభుత్వంపై జనం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. భారాస కార్యకర్తలు అధైర్య పడొద్దని, పోరాటానికి సిద్ధంగా ఉండాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.




# సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

**ఇబ్రహీంపట్నం,జనవరి 07 ( ప్రజాజ్యోతి):**

సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని సహపక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో మహిళలకు చదువు కోసం ఎంతో కృషి చేసి మహిళలందరికీ చదువు నేర్పిన గొప్ప నాయకురాలు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాదులువేశారని అన్నారు. మహిళల విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. చిన్నతనం నుండే ఎన్నో అవమానాలు పడుతూ తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో కలసి సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా ఎన్నో రకాల ఉద్యమాలు నిర్వహించిన గొప్ప సంస్కర్తలు సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే అని తెలిపారు..కులమతాలకు అతీతంగా ఆ కాలంలోనే మహిళలకు చదువు నేర్పడం కోసం ఎంతో కృషి చేసింది సావిత్రిబాయి పూలే..ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని బాలికల విద్య కోసం విశేషమైనటువంటి కృషి చేసినారు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.. దేశవ్యాప్తంగా నిత్యా సోదరులు విపరీతంగా పెరిగి పోతున్నాయి సామాన్యులకు ధరలు అందుబాటులో లేకుండా ఉన్నాయి, ధరలను బిజెపి ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.రేషన్



షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకుల వస్తువులను అందజేయాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని తెలిపారు.మహిళలకు ముఖ్యంగా 2500 ప్రతినెల ఇస్తామని చెప్పినటువంటి వాటిని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆశలత, రాష్ట్ర నాయకురాలు మస్కు అరుణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ సుమలత, ఇందిరా, మున్ని, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ లో ప్రయాణించే ప్రయాణికులకు ఓమ్ని హాస్పిటల్ శుభవార్త..

**కూకట్ పల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు మెట్రో అధికారులు ఓమ్ని హాస్పిటల్స్ యాజమాన్యం శుభవార్త చెప్పింది. మెట్రో రైలు ప్రయాణించే వారికి 399 రూపాయలతో కూడిన ఈసీజీ, చెస్ట్ ఎక్స్ రే, సి.బి.పి, ఆర్.బి.ఎస్ డాక్టర్ కన్సల్టెంట్ తో కూడిన హెల్త్ ప్యాకేజీ ను అందిస్తున్నట్లు ఇన్ కార్స్ సంస్థ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. ఇకనుండి కూకట్ పల్లి మెట్రో స్టేషన్ కు సంబంధించి ఓమ్ని హాస్పిటల్స్ కూకట్ పల్లిగా నామకరణం చేస్తున్నట్లు మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డి తెలిపారు. నేడు కూకట్ పల్లి నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో రైల్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ ఆసుపత్రి తరపున మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనుల పైన ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తామని అన్నారు. ఈరోజు నుండి మెట్రో సంస్థతో తాము కూడా ఒక భాగంగా నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




మెట్రో రైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లోకేష్ ,ఓమ్ని గ్రూప్ డైరెక్టర్ పూర్ణిమ రెడ్డి, ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్ శివ, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అంకిత్ షా, యూనిట్ హెడ్ మెడికల్ సూపర్డెంట్ వారీస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ కళాకారులకు అండగా ఉంటా మందకృష్ణ మాదిగ

- లక్ష దప్పులు వేల గొంతుల సభకు కళాకారుల పూర్తి మద్దతు : అనుముజు వెంకటేష్
- ఎస్సీల ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలి : దరువు అంజన్న
- లక్ష దప్పులు వేల గొంతులై కదులుతాం: నకరికంటి కిరణ్

**కుత్బుల్లాపూర్ జనవరి 7(ప్రజా జ్యోతి)**




ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై చేపట్టిన లక్ష దప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శనకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పూర్తి మద్దతు ఉంటుందని కొలు కళాకారులు హామీ ఇచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన లక్షల దప్పులు - వేల గొంతులు మద్దతు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ మాది ఉపకులాల గురించి జరుగుతున్న పోరాటం చివరి దశకు వచ్చిందని, కమిటీలన్నీ అనుకూలంగా ఉన్న, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కానీ సోదరులు అడ్డుపడడం పద్ధతి కాదని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ జాతి చేస్తున్న ఈ ఉద్యమానికి కళాకారులు మద్దతు తెలుపడం హర్షించదగ్గ విషయమని అన్నారు, గత పది సంవత్సరాలుగా అనుమొజు వెంకటేష్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చేస్తున్న కళాకారుల ఉద్యమానికి నా మద్దతు పూర్తిగా ఉంటుందని మందకృష్ణ మాదిగ మద్దతు తెలియజేశారు, కళాకారుల హక్కుల సాధనకై ఉద్యోగాలు వచ్చేలా నేను సీఎంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు, ఉద్యమం అన్నప్పుడు చాలా రకాల పరిణామాలు ఉంటాయని వాటిని సర్దుకొని ముందుకు నడవాలని ఆయన హితవు పలికారు. కృష్ణన్న చేస్తున్న ఉద్యమానికి కళాకారుల మద్దతు మాదిగ,మాదిగ ఉప కులాల హక్కుల సాధనకై చేస్తున్న ఉద్యమానికి కళాకారుల పూర్తి మద్దత్తు ఉంటుందని, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజు వెంకటేశం అన్నారు. నిరుద్యోగ కళాకారులకు ఉద్యమానికి మంద కృష్ణ మద్దతూ ఉండాలని కోరారు. మందకృష్ణ ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక శక్తి మందకృష్ణ అన్న చేస్తున్న ఉద్యమం, ఏబీసీడీ వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామికమని, కనుక తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అమలు చేయాలన్నారు. గత తెరాస ప్రభుత్వం కళాకారులకు అన్యాయం చేసిందని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు చేయాలన్నారు. లక్ష దప్పులు - వేల గొంతులై సాగుతాం అణగారిన వర్గాల అభ్యున్నతికై కొనసాగుతున్న ఈ మహోద్యమానికి కృష్ణన్న వెంబడి సాగుతామణి, మా కళాకారుల ఉద్యమానికి మద్దత్తు ఇస్తున్నందుకు ధన్యవాదములు అని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నకిరకంటి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వీరాజ్ యాదవ్, వెంకటేష్ నేత, దండోరా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు యన్. వై అశోక్,అంతడుపుల నాగరాజు, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, మాట్ల తిరుపతి, చంద్రశేఖర్, మురళి, కళాకారుల సంఘం నేతలు, గణేష్, చిరంజీవి, సైదులు, రాచకొండ రమేష్, రమా, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు దాడులు చేసే పాలన

- బిజెపి ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల జనవరి 07(ప్రజా జ్యోతి):**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార మదంతో బిజెపి కార్యాలయం పై రాళ్లతో దాడి చేస్తే ఊరుకోదని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దాడులు చేయడం పిరికి పందల చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని అన్నారు. పోలీసుల సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు కార్యాలయం పై దాడి చేయడం దుర్మార్గం అని పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ప్రశ్నించారు. అసహనం కోల్పోయి మీరు చేసిన చర్యలకు వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తలు తిరగబడితే పరిస్థితులు వేరేలా ఉంటాయని హెచ్చరించారు. మా సహనాన్ని అసమర్థత భావించొద్దని మేము హింస రాజకీయం ప్రోత్సహించమని అలాగని మాపే దారులు చేస్తే సహించేది లేదని అన్నారు. ఎవరి పట్ల వ్యాఖ్యలైన మీకు నచ్చకపోతే నిరసన తెలియజేయండి కానీ కార్యాలయాలపై దాడి చేయడం సరికాదు అన్నారు. కాంగ్రెస్ నీచ సంస్కృతి రాష్ట్రానికి సరైనది కాదని హెచ్చరించారు.దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దోమల బెడదతో కాలనీవాసులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు



**కూకట్ పల్లి, జనవరి 07 (ప్రజా జ్యోతి) :**

దోమల బెడద పై వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గాడికి వినతి పత్రం అందించిన స్థానికులు....శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి కమలమ్మ కాలనీలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక నిత్యం డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ దుర్వాసన వెదజల్లడం ద్వారా దోమల బెడద ఎక్కువ అయి డెంగు మలేరియా వ్యాధులు వ్యాపించి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే తగు చర్యలు చేపట్టి నూతన రోడ్డు డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కు వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజు పటేల్, వైస్ ప్రెసిడెంట్ డేవిడ్,గంగాధర్ వెంకటేష్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నగేష్, బాబు స్వామి, అజాం, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

- అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



**(ప్రజాజ్యోతి జనవరి07/తలకొండపల్లి)**

గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర సందర్భంగా హైదరాబాద్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సన్మానించి బుకే అందజేసిన ఎ.ఏం.సి.డైరెక్టర్ చర్లవెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, ఎం. ఏ.అజీజ్‌లి తదనంతరం లివెల్జాల్ మరియు పరిసర గ్రామాల మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాడానికి నిధులు మంజూరు చేయించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది రోడ్లు,వెల్జాల్ నరసింహస్వామి దేవాలయం గుట్ట నుండి వెంకటపూర్ వరకు ,ఇత్రాయపల్లి వరకు మాదాయ పల్లి నుండి.జగబోయినపల్లి వరకు.మాధయ పల్లి నుండి బొమ్మరాశి పల్లి వరకు.చౌదర్ పల్లి నుండి సంగాయిపల్లి వరకు.చౌదర్ పల్లి నుండి గట్టి ఇప్పల పల్లి వరకు.వెంకటాపూర్ నుండి మారెల్లిగడ్డ తండా వరకు. అంతారం నుండి చిన్నఆదిరాల వరకు. అంతారం నుండి లింగంధన రోడ్డు వరకు,జూలపల్లి నుండి చుక్క గుట్ట తండా వరకు .జూలపల్లి నుండి నిడదవెల్లి రోడ్డు వరకు ,చంద్రధన ఆర్.బి నుండి నల్లరాల్ల తండా వరకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జి .శ్రీనివాస్ మూర్తి నాయకులు ఏ.వెంకట్ రెడ్డి, సి.చెన్నారెడ్డి,ఎండి రహీం, బి నర్సింలు ఎం.ఏ.అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కొప్పుల నర్సింహా రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

గత సంవత్సరం నుండి నడుస్తున్న డ్రైనేజీ పనులు పరిశీలించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నగర్, సాయినాథ్ కాలనీ, మల్లికార్జున నగర్ కాలనీ, ఆగమయ్య నగర్ కాలనీలకు సంబందించిన గత 6నెలల నుండి ఆర్ అండ్ బి అధికారులు పర్మిషన్ ఇవ్వక పోవడంతో నిలిచిపోయిన పనులు ఎంతో శ్రమించి గత జిహెచ్ఎంసికమీషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆర్ అండ్ బి అధికారులు ఈఈ ఆశ డి ఈ ధర్మరెడ్డి వారి సహకారంతో డ్రైనేజీ పనులు మొదలైయ్యాయని మెయిన్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్,షాపులకు కూడా డ్రైనేజ్ సమస్య తీరుతుందని దాదాపు 25 సంవత్సరాల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## రక్షిత కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలి

- తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- 4 గ్రామాల్లో 1400 ఎకరాలు సాగు చేస్తున్న రైతులు



యాచారం, జనవరి 07 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. నందివనపర్తి, సింగారం, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలలో 1400 ఎకరాల సాగుచేస్తున్న రక్షిత కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని అన్నారు. రైతు భరోసా ద్వారా రూ. 15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం మాట మార్చి రూ. 12 వేలు ఇస్తామంటుందని రైతు భరోసా విషయంలో లేని ఆంక్షలతో రైతులను తగ్గించే ఆలోచన చేస్తుందని అన్నారు. భూమి లేని పేదవారికి ఏటా రూ. 12 వేలు ఇస్తామని చెప్పినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన వారికే అంటూ లింకులు పెట్టీ కోతలు పెట్టె పనిలో ప్రభుత్వం ఉందన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కాక తప్పదని అన్నారు.

# దివ్యాంగులకు చేయూతనిస్తే స్వశక్తితో ఎదుగుతారు

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి
- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య
- దివ్యాంగులకు సహాయ పరికరాలు, దుప్పట్ల పంపిణీ



యాచారం, జనవరి 07 (ప్రజాజ్యోతి):

దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా సత్య సాయి సేవ సంస్థల సహకారంతో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగుల భవనంలో దివ్యాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో దివ్యాంగుల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి చేయూతనందిస్తే వారు స్వశక్తితో ఎదుగుతారని ఈ క్రమంలో దివ్యాంగులకు చేయూతనందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం జంగయ్య మాట్లాడారు. వందమంది దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కొత్త పింఛన్లు మంజూరు చేసి పెంచుతామన్న పింఛన్లు పెంచాలన్నారు. దివ్యాంగుల భవనానికి రూ. 5 లక్షలు కేటాయించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమ దృష్ట్యా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని వెంకటేశ్వర్లు శేఖర్ రెడ్డి అన్నారు. కార్యక్రమములో సిఐ నర్సింహరావు, ఎంపిడిఓ నరెందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, సత్యసాయి సేవ సంస్థల జిల్లా నాయకులు దినావన్ రావు, సెర్ప్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి రిమాండ్

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07( ప్రజా జ్యోతి )

ఇద్దరు వ్యక్తులపై హత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పసుమాముల గ్రామానికి చెందిన మోడేపు శ్రీనివాస్ గౌడ్ సోదరుడు మోడేపు సత్యనారాయణ గౌడ్, అతనికి వదిన వరుస అయ్యే భారతమ్మకు పసుమాముల గ్రామంలోని సర్వే నెంబర్ 253 లో ఉన్న భూమికి సంబంధించి గత కొంతకాలంగా వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ విషయంపై మోడేపు శ్రీనివాస్ గౌడ్ పైన బాధితులు ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదయింది. ఈ క్రమంలో ఈ నెల 3న ఉదయం తొమ్మిది గంటల సమయంలో మోడేపు సత్యనారాయణ గౌడ్, మోడేపు భారతమ్మ, ఆమె కుమారుడు మోడేపు బాలకిషన్ ముగ్గురు కలిసి పసుమాముల గ్రామం నుండి తారామతి పేట గ్రామం వైపు వెళ్లే రోడ్డులో ఉన్న రామాలయానికి కారులో వెళు



తుండగా మోడేపు శ్రీనివాస్ గౌడ్ తన స్కార్పియో వాహనంతో మోడేపు సత్యనారాయణ గౌడ్ ప్రయాణిస్తున్న కారును అడ్డగించి కారుతో బలంగా ఢీకొట్టడమే కాకుండా పెద్ద పెద్ద రాళ్లతో కారు అద్దాలను ధ్వంసం చేయడమే కాకుండా, ఇనుప రాడ్డుతో భారతమ్మ పై దాడి చేసి హత్య చేయడానికి యత్నించినట్లు మోడేపు భారతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోడేపు శ్రీనివాస్ గౌడ్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా





జడ్చర్ల : జనవరి 7 (ప్రజా జ్యోతి)

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ లో ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పోలీసులు, యువకులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా విద్యార్థులకు, సందర్శకులకు అవగాహన కల్పించనున్నారు.నెల రోజుల పాటు విస్తృత స్థాయి లో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ,ఎం.ఎల్.సి ఏ.వి.యన్ రెడ్డి,శాసన సభ్యుల (మహబూబ్ నగర్) యెన్నం శ్రీనివాసరెడ్డి, అనిరుధ్ రెడ్డి(జడ్చర్ల), జి మధు సూధన్ రెడ్డి, వాకిటి శ్రీ హరి(మక్తల్), (దేవరకద్ర), విద్యా శాఖ డైరెక్టర్ ఈ.వి నరసింహ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కిషన్, ఎం.వి. ఐ రఘు తదితరులు పాల్గొన్నారు

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుదాం

**- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో**

నాగర్ కర్నూలు జనవరి 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఎకరాకు 15 వేల రూపాయల రైతు భరోసా డబ్బులు ఇవ్వాలంటూ మంగళవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను తుంగల తొక్కుతూ కోతలు విధిస్తూ 12,000 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుండడాన్ని నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చిన రైతుల పై ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా రైతులకు ప్రతి ఎకరానికి 15 వేల రూపాయల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక నేటి వరకు కూడా ఒక్క ఎకరాకు కూడా రైతు భరోసా ఇవ్వకపోగా కోతలు విధిస్తూ రైతుబంధు భరోసా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఒక మాట మంత్రులు ఒక మాట చెబుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు రాష్ట్ర



ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం యసంగి రెండు పంటలకు ఎలాంటి కోతలు లేకుండా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందించే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,సింగల్ విండో డైరెక్టర్ చిలుక రాందేవ్ రెడ్డి,పి స్వామి,సలావుద్దీన్ ఖాన్, హుస్సేనీ నాయక్,కాళ్ల నవీన్ కుమార్, మోహన చారి, అబ్బాసలి వెంకటయ్య, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అజ్మీర్ ఉర్సు ఉత్సవాలు వేడుకలు

నాగర్ కర్నూల్ జనవరి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

హజరత్ ఖ్వాజా మైనుద్దీన్ చిస్తి రహమతుల్లాహీ అలే (అజ్మీర్) ఖ్వాజా గరీబ్ నవాజ్ ఉర్సు ఉత్సవాలు వేడుకలను సందర్భంగా ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తిమ్మాజీ పెట్ మండల కేంద్రంలో ప్రతి ఏడాది ఉర్సు ఉత్సవాలు దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న రసూల్ ఖాన్ కుమారుల ఆధ్వర్యంలో షఫీ ఉల్లా ఖాన్ ఇంట్లో జామియా మస్జిద్ షేక్ ఇమామ్ రషీద్ మక్కి పాల్గొని ఖాత్మే ఖురాన్ బోధించి ఫాతేహాలు ఇచ్చిన అనంతరం కుల మతాలకతీతంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలో ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఖీర్ అదేవిధంగా అరటి పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షఫీ ఉల్లా ఖాన్,ఖాజా పాషా ఖాన్,ఫిరోజ్ ఖాన్,ఇమ్రోజ్ ఖాన్,ఇంతియాజ్



ఖాన్, మాజీ కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రజాక్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇబ్రహీం,అవేష్, అఖిల్,జావీద్,సోహేల్ నసీర్,సాజిద్,మోస్సిన్, ఖాజాబాబా,ఖాజా మైనుద్దీన్, అఫ్రోజ్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



హుస్నాబాద్, జనవరి 07 (ప్రజా జ్యోతి):

తెలుగువారి పండుగలలో ప్రత్యేకమైన పండుగగా గుర్తింపు పొందిన సంక్రాంతి పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థులు వివిధ రంగులతో అలంకరించిన ముగ్గుల పోటీలలో బాలికలు, ప్రత్యేకంగా బాలురు పాల్గొన్నారు. భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు ప్రదర్శించడం జరిగినది. ముగ్గుల పోటీలలో ఉన్నత విభాగంలో మొదటి బహుమతి చందన శ్రీ, వైష్ణవి, ద్వితీయ బహుమతి వెన్నెల, తేజస్విని ప్రాథమిక విభాగంలో ప్రథమ బహుమతి వర్షిత, హిమాన్సిక, ద్వితీయ బహుమతి వర్షిని, సాన్వి బాలుర విభాగంలో సంతోష్, అభిరామ్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంగా జరుపుకునే మకర సంక్రాంతి పండుగ తెలుగు వారికి ఎంతో ప్రీతికరమైనదని మూడు రోజులు ఆనందోత్సాహాలతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగను అత్యంత భక్తి పూర్వకంగా జరుపుకుంటారన్నారు. చలికాలం నువ్వులు బెల్లంతో తయారు చేసిన పిండి పదార్థాలను తయారు చేస్తారని దీనితో చలి నుండి రక్షించుకోవడానికి ఈ పదార్థాలు తోడ్పడతాయన్నారు. రైతులు కొత్తగా ధాన్యం ఇంటికి వచ్చిన సందర్భంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారని అందరి కుటుంబాలలో సుఖసంతోషాలు వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి




అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 07( ప్రజా జ్యోతి)

డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కు నిధులు మంజూరు చేయాలంటూ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలుసుకొని వినతి పత్రం అందజేశారు.బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో వీధి దీపాలు, రోడ్లు, పార్కుల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వి. తిరుమలేష్

**- వడ్డెరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తా**



యాచారం, జనవరి 07 (ప్రజాజ్యోతి):

వడ్డెరుల సంక్షేమం కోసం నిరంతరం తన వంతు కృషి చేస్తానని జిల్లా వడ్డెర సంఘం నూతన అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్ అన్నారు. మంగళవారం వడ్డెర సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వడ్డెర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా వరికుప్పల తిరుమలేష్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన తిరుమలేష్ మాట్లాడారు. వడ్డెరులంతా ఐకమత్యంతో సంఘటితమయ్యేలా ఏకతాటిపైకి తీసుకొస్తామని వడ్డెరుల సత్తాను చాటి వడ్డెరులకు దక్కవలసిన రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూప మహేశ్వరి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ అధ్వర్యం లో క్యాలెండర్ పంపిణి

బొమ్రాస్‌పేట జనవరి 7 ప్రజాజ్యోతి:

బొమ్రాస్‌పేట మండల వ్యాప్తంగా పలు పాఠశాలలలో తుంకమెట్ల నాందాపూర్ ఏర్పు మల్ల చౌదర్పల్లి, నాగిరెడ్డిపల్లి , బొమ్రాస్‌పేట మెట్లకుంట,బుర్రి తాండ తదితర పాఠశాలలకు యుటిఎఫ్ కాలమానిని (క్యాలెండర్) పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నా డి.ఏలు, పి.ఆర్.సి, మెడికల్ ,సరెండర్, జిపిఎఫ్ తదితర బిల్స్ విడుదల చేయాలని,317 ద్వారా డిస్లొకేటెడ్ అయిన వారికి న్యాయం జరిగేలా చూడాలని మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్ ఎండి అలీముద్దీన్ గార్లు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు నడిమింటి మల్లేష్ శివరాజ్ మండల కార్యదర్శులు సర్దార్ కిషన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**రాయపోల్ జనవరి 7 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేసిందని రాయపోల్ మండలకాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అన్న బోయిన అనిల్ గౌడ్ అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ జ్యోతి మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ అర్హులైన వారికి సొంతింటి జాగా ఉన్నవారికి ఇల్లు మంజూరు చేస్తుందని ఇప్పటికే సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు ఈనెల 15 నుండి కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభ పెట్టి రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ప్రభుత్వం ఉందని అన్నారు రైతులకు జనవరి 26 నుండి రైతు భరోసా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.

## ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష ఎస్సై అరవింద్

**మోమిన్ పేట్ జనవరి 7 (ప్రజా జ్యోతి )**



డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఇద్దరు వ్యక్తులను జైలు శిక్ష విధించడం జరిగిందని మోమిన్పేట్ ఎస్సై అరవింద్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఎనకతల గ్రామానికి చెందిన మురళి రమేష్ బోయిని శ్రీశైలం ఇద్దరు మిత్రులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది అన్నారు వాహనాలు నడిపే లబ్ధిదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకొని జైలుకు పంపడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిల్ గ్రూప్ డైరీని ఆవిష్కరించిని మహేష్ రెడ్డి

**పరిగి, జనవరి 07 (ప్రజాజ్యోతి):**



పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాసంలో మంగళవారం ఆదిల్ గ్రూప్ సంబంధించిన డైరీని అలాగే క్యాలెండర్ ను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మెహమూద్ అలి, ఆదిల్ గ్రూప్ చైర్మన్ ఆదిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, రవికుమార్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు

**చేర్యాల ప్రజాజ్యోతి:**



చేర్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి దాసరి శ్రీకాంత్ సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి గారు మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, డిసిసి సహాయ కార్యదర్శి మంచాల చిరంజీవులు కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ ఆదేవు చంద్రయ్య ముస్త్యాల కిష్టయ్య కౌన్సిలర్లు చెవిటి లింగం ఆదేవు నరేందర్ తుమ్మలపల్లి సంజీవులు ముస్త్యాల యాదగిరి నామినేటెడ్ డైరెక్టర్లు పాల లక్ష్మి నారాయణ తడక లింగం మామిడాల నాగరాజు అల్లం శ్రీనివాస్ బైతి శ్రీను బైరగోని భాను గౌడ్ సీనియర్ నాయకులు ఎండీ జహిరోద్దిన్, కాశెట్టి ఉపేందర్ పచ్చిమడ్ల వెంకటయ్య పోతుగంటి ప్రసాద్ అంబాల బుచ్చి రాములు అంబాల శ్రీనివాస్ వెలుగల రఘువీర్ కొలుపుల యాదగిరి కర్ర సంతోష్ రెడ్డి బందిగ రాకేష్ అల్లం రవి నీలం సన్నీ భూమని బాలరాజు ఆరుట్ల వినీత్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి తోళ్ళ రాజేశ్వరి రేకులపల్లి విజయలక్ష్మి సందింటి లక్ష్మి, నీలం చింటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి పిరికిపందల చర్య

**- సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి**

**సిద్దిపేట ప్రజాజ్యోతి:**



బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి పిరికిపందల చర్య అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. హింసాకాండకు స్వేచ్ఛనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధర్మం లోకి కూరుకుపోవడం చాలా దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ గుండాయిజం ఆనవాయితీగా ఉంటుందని ఆరోపించారు. కార్యాలయాలపై ఇటువంటి హింసాత్మక దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. జరిగిన సంఘటనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ ప్రజాస్వామ్యం ఖూని అవుతుందనడానికి నిదర్శనం ఈదాడి అన్నారు. బిజెపి కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకునే విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్ ఫోన్లు కు దూరంగా ఉంచాలి

**- జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం**

**మోమిన్ పెట్ జనవరి 7 (ప్రజా జ్యోతి )**




చదువుకునే పిల్లలకు విద్యార్థులకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం సూచించారు మంగళవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు సమ్మయ్య అధ్యక్షతన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తోకలిసి మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంతో విద్యను అందించాలని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అని సూచించారు మానవతా విలువలతో కూడిన విద్యార్థి దేశ అభివృద్ధికి సహాయ పడుతుందని తెలంగాణ రాష్ట్రంలో మానవతా విలువల కూడిన విద్యను అందించాలని అన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల సీనియర్ నాయకులు మహంతి స్వామి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ మండల జనరల్ సెక్రెటరీ సురేందర్ పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఉపాధ్యాయులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు

**బొంరాస్ పేట జనవరి 7( ప్రజా జ్యోతి):**

బొంరాస్ పేట మండల పరిధిలోని అనేక ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మండల పరిధిలోని టేకులగడ్డ తండాకు చెందిన ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్ యూనియన్ సమావేశాల పేరుతో విధులకు ఎగనామం పెట్టడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తండావాసులు ఆరోపించారు. మరియు ఉపాధ్యాయులు ఈ మధ్యకాలంలో రాజకీయ నాయకుల వలె పాఠశాలలను సందర్శిస్తూ తమ వృత్తిని విస్మరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇదే విషయమై ఎంఈఓ హరిలాల్ ను వివరణ కోరగా గతంలో నిర్వహించిన సమావేశాల్లో ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఎంఆర్సిలో సెలవు సంబంధించిన దరఖాస్తు పెట్టుకోవాలని ఆదేశించిన పలువురు ఉపాధ్యాయులు ఆదేశాలను పట్టించుకోవడంలేదని వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.